స్కాన్ చేయండి

www.vaarthavedhikasurya.com

PRGI NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 2 | సంచిక: 97 | మంగళవారం, 25 ఆగస్టు, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 2 | ISSUE : 97 | TUESDAY, AUGUST 25, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |


## ఫుడ్ ప్రాసెసింగ్‌తో పంటలకు విలువ జోడిదాం

- అంతర్జాతీయ మార్కెట్లకు మన వ్యవసాయ ఉత్పత్తులు
- ఆంధ్రా పాప్ కార్న్, అరకు కాఫీ, కోస్తా కోకో గ్లోబల్ బ్రాండ్లుగా మారాలి
- దేశీయ రకం హైబ్రీడ్ పాప్ కార్న్ మొక్కజొన్న విత్తనాలు విడుదల

2 లో..



వెంటిలేటర్ పేలి ఆస్పత్రిలో

## అగ్నిప్రమాదం

- ముగ్గురు నవజాత శిశువుల మృతి

**ముంబై:** మహారాష్ట్రలోని అమరావతిలో సోమవారం తెల్లవారుజామున ఘోర అగ్నిప్రమాదం సంభవించింది. అమరావతి జిల్లా మహిళా ఆస్పత్రిలో మంటలు చెలరేగి ముగ్గురు నవజాత శిశువులు మృతిచెందగా.. మరో ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఆస్పత్రి మడో అంతస్తులోని ప్రత్యేక నవజాత శిశు సంరక్షణ విభాగంలో 39 మంది చిన్నారులు చికిత్స పొందుతున్నారు. అయితే, తెల్లవారుజామున 3:30 గంటల ప్రాంతంలో వెంటిలేటర్ ఒక్కసారిగా పేలడంతో మంటలు చెలరేగాయి. నిమిషాల్లో ఎలవన్సీయ మొత్తం వ్యాపించాయి. దీంతో పొగ పీల్చడం, తీవ్రమైన కాలిన గాయాలు కారణంగా ముగ్గురు శిశువులు ప్రాణాలు కోల్పోయారు. అగ్నిప్రమాదం జరిగిన వెంటనే వైద్యులు, నర్సులు, ఇతర ఆస్పత్రి సిబ్బంది వార్డుకు చేరుకుని చిన్నారులను కాపాడారు. తీవ్రంగా గాయపడిన ఆరుగురు నవజాత శిశువులను చికిత్స నిమిత్తం సవిపంలోని సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రికి తరలించారు. కాగా, ఈ ఘటన స్థానికంగా తీవ్ర సంచలనం రేపుతోంది.

సింగరేణిని కాపాడుకుంటూ..

# లాభాల బాటలో నడిపిస్తాం

- సింగరేణికి ఉజ్వల భవిష్యత్తుకై క్రిటికల్ మినరల్స్ వైపు అడుగులు!
- బొగ్గుకే పరిమితం కాకుండా బంగారం, లిథియం మైనింగ్‌లోకి సింగరేణి
- ఎన్‌టీపీసీ స్థాయిలో సింగరేణిని నిలబెట్టడమే ప్రభుత్వ ధ్యేయం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**హైదరాబాద్, ఆగస్టు 24 (వార్త వేదిక సూర్య):** తెలంగాణ రాష్ట్రానికి ఆత్మ లాంటి అత్యుత్తమ ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణిని కాపాడుకుంటూ, భవిష్యత్ తరాలకు కూడా లాభదాయక సంస్థగా అందించడమే తమ ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. సింగరేణి ఉజ్వల భవిష్యత్ కోసం దిశా నిర్దేశర చేస్తూ కంపెనీ మనుగడకు కీలకమైన బొగ్గు బ్లాక్‌లు సాధించడంలో సంపూర్ణ సహకారం అందిస్తున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లుకు సింగరేణిలోని గుర్తింపు, ప్రాతినిథ్య, అధికార సంఘాల నాయకులు సోమవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో కొత్త బొగ్గు బ్లాక్‌లను



తెలంగాణ పెట్టుబడులను

# అడ్డుకునే కుట్ర

- గుజరాత్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా మోడీ
- సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా ప్రధాని వ్యవహారం
- అమెరికా టూర్ రద్దును ఊరికే వదలబోం
- పార్లమెంటులో కాంగ్రెస్ ఖచ్చితంగా నిలదీస్తుంది
- నన్ను అడ్డుకున్నా.. నా లక్ష్యాన్ని అడ్డుకోలేరు
- మీడియాతో సిఎం రేవంత్ మండిపాటు

**హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):** పెట్టుబడుల సాధన కోసమే విదేశీ పర్యటనకు సంకల్పించామని సిఎం రేవంత్ రెడ్డి వివరించారు. అయితే, దురుద్దేశపూర్వకంగా తన అమెరికా పర్యటనను కేంద్రం తిరస్కరించిం దని ఆరోపించారు. రాష్టాలకు కేంద్రం సహకరించాలనేదే సమాఖ్య స్ఫూర్తి అని తెలిపారు. అయితే అందుకు విరుద్ధంగా కేంద్ర విధానాలు ఉన్నాయని అన్నారు. వికసిత్ భారత్ 2047లో భాగంగా తెలంగాణ రైజింగ్ 2047ను ప్రకటించామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. లండన్ నుంచి తిరిగి వచ్చిన తరవాత సోమవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ... ట్రిలియన్ డాలర్ల ఎకానవి తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. మిగతా 2లో..

## క్రమశిక్షణ కమిటీకి కొండా సురేఖ వ్యవహారం

2 లో..

- ఇందులో ఎవ్వరు కూడా ఇక మాట్లాడొద్దు
- సెప్టెంబర్ 7 నుంచి అసెంబ్లీ సమావేశాలు
- రాజకీయ వ్యవహారాలపై ప్రజాపతినిధులతో రేవంత్ చర్చ



## దివ్యాంగులకు కొనసాగించొచ్చు

- కల్యాణలక్ష్మి పథకాల స్టేపై ప్రభుత్వానికి స్వల్ప ఊరట
- కౌంటర్ దాఖలుకు మరింత గడువు కోరిన ఏఏజీ


2 లో..

శాసనసభ కమిటీలకు

# ఎంతో ప్రాధాన్యం

- ఆయా వర్గాల అభివృద్ధికి కమిటీలు కృషి చేయాలి
- బడ్జెట్ కేటాయింపులు సమీక్షించుకోవాలి
- శాసనమండలి కమిటీల సమావేశంలో గుత్తా సుఖేందర్‌రెడ్డి గడ్డం ప్రసాద్

2 లో..







https://epaper.vaarthavedikasurya.com

వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

**వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను:**

వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు అబ్దుల్లాపూర్‌మెట్టు, హయత్‌నగర్, వనస్థలిపురం, ఎల్.బి.నగర్, దిల్‌సుఖ్‌నగర్, తుర్కయంజాల్, ఇబ్రహీంపట్నం, ఉప్పల్, బాలాపూర్, మంచాల, యాచారం, చేవెళ్ళ, శంషాబాద్, శంకర్‌పల్లి, కందుకూరు, కడ్తాల్, ఆమన్‌గల్, గండిపేట, శేరిలింగంపల్లి, తలకొండపల్లి, షాద్‌నగర్, కేశంపేట, కొందుర్గ్, కొత్తూర్, మాడ్గుల్ మండలాలలో పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.

**అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.**

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

సెల్: 9985389183, 7386949183




రైతు నేత

## సారంపల్లి మల్లారెడ్డి కన్నుమూత

- కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న కమ్యూనిస్టు నేత
- హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సోమవారం తుదిశ్వాస
- సిఎం రేవంత్, బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ సంతాపం

**హైదరాబాద్, (వార్తా వేదిక సూర్య):** కమ్యూనిస్టు సీనియర్ నాయకుడు, రైతు సంఘం నాయకులు సారంపల్లి మల్లారెడ్డి (88) కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన హైదరాబాద్‌లోని నిమ్స్ మిగతా 2లో..

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి:2 | సంచిక: 97
మంగళవారం
25 ఆగస్టు, 2026

# రైతు నేత సారంపల్లి మల్లారెడ్డి కన్నుమూత

(మొదటి పేజీ తరువాయి)

ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సోమవారం తుదిశ్వాస విడిచారు. రేపు ఉదయం ఎంబీ భవన్‌కు ఆయన పార్థివ దేహాన్ని తరలించనున్నారు. అక్కడ అభిమానుల సందర్శనార్థం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం వరకు ఉంచనున్నారు. మల్లారెడ్డి స్వస్థలం వరంగల్ జిల్లా నర్సంపేట. ఆయన కొన్ని దశాబ్దాలుగా రైతు సమస్యలపై పోరాడుతు న్నారు. అఖిల భారత కిసాన్ సభ ఉపాధ్య క్షుడిగానూ ఆయన పనిచేశారు.

## సారంపల్లి మృతికి సీఎం రేవంత్ సంతాపం

రైతాంగ సమస్యలపై నిరంతరం పోరాడిన రైతు నాయకుడు, కమ్యూనిస్టు నేత సారంపల్లి మల్లారెడ్డి మరణించారని తెలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. రైతుల హక్కులు, వ్యవసాయ సమస్య ల పరిష్కారం కోసం ముందుండి అనేక ఉద్యమాలు నడిపించారని గుర్తుచేశారు. రైతు సంఘం నేతగా, అఖిల భారత కిసాన్ సభ ఉపాధ్యక్షుడిగా ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు. భూమి హక్కులు, సా గునీరు, వ్యవసాయ రుణాలు, విత్తనాలు వం టి వ్యవసాయ రంగానికి సంబంధించిన విస్తృ త అంశాలపై నిరంతరం కృషి చేస్తూ జీవితా న్ని రైతుల సంక్షేమం కోసం అంకితం చేసిన నాయకుడు మల్లారెడ్డి గారని పేర్కొన్నారు. సారంపల్లి మల్లారెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. మల్లారెడ్డి కుటుంబ సభ్యులు, అభిమానులకు ముఖ్యమంత్రి గారు సంతాపాన్ని, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ సంతాపం

అఖిలభారత రైతు సంఘం నేత, కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు సారంపల్లి మల్లారెడ్డి మరణం పట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంతాపం ప్రకటించారు. సారంపల్లి.. రైతాంగ సమస్యలపై, వ్యవసాయ రంగం అభి వృద్ధి కోసం, తన జీవితకాలం పోరాటం చేసి న నిబద్ధత కలిగిన రైతు ఉద్యమ నాయకుడని కేసీఆర్ కొనియాడారు. సారంపల్లి మరణం భారత రైతాంగ ఉద్యమానికి తీరని లోటని కేసీఆర్ అన్నారు. మల్లారెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన ప్రార్థించారు. వారి కుటుంబసభ్యులకు కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# దివ్యాంగులకు కొనసాగించొచ్చు

**హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):**

తెలంగాణ హైకోర్టులో రాష్ట్ర ప్రభుత్వానికి స్వల్ప ఊరట లభించింది. ప్రభుత్వం అమలు చేస్తున్న కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద దివ్యాంగ వధువులకు అందిస్తున్న అదనపు సాయాన్ని కొనసాగించేందుకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో వీరికి ఈ పథకాల వర్తింపుపై విధించిన స్టేను హైకోర్టు సోమవారం ఎత్తివేసింది. దివ్యాంగులకు మినహా మిగిలిన వారికి ఈ రెండు పథకాలపై విధించిన స్టే కొనసాగుతోందని స్పష్టం చేసింది. అయితే దీనిపై వాదనలు వినిపించడానికి రాష్ట్ర ప్రభుత్వం రెండు వారాల గడువు కోరింది. ఈ పథకాల కింద సాధారణ లబ్దిదారులతో పోలిస్తే దివ్యాంగ వధువులకు 25 శాతం అదనంగా ఆర్థిక సాయం అందించేలా గతంలో ప్రభుత్వం జీవో జారీ చేసింది. సోమవారం ఈ పథకాల అమలుపై దాఖలైన పిటిషన్లపై విచారణ జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వం తరపు న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ.. దివ్యాంగుల హక్కుల చట్టం నిబంధనలకు అనుగుణంగానే ఈ ప్రత్యేక ఆర్థిక సాయాన్ని అందిస్తున్నట్లు హైకోర్టు ధర్మాసనానికి స్పష్టం చేశారు. ప్రభుత్వ వాదనలతో ధర్మాసనం ఏకీభవించింది. దీంతో దివ్యాంగ వధువులకు ఈ పథకాల కొనసాగింపునకు ఆదేశించింది.

## 'ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగుపరచాలి'

**హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):**

తెలంగాణ మానవ హక్కుల కమిషన్ చైర్‌పర్సన్ డా.జస్టిస్ షమీమ్ అక్తర్ నేతృత్వంలో, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు, తరగతి గదులు, మరుగుదొడ్లు తదితర ప్రాథమిక సౌకర్యాలపై కీలక ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్రంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో తగిన తరగతి గదులు, మరుగుదొడ్లు మరియు ఇతర ప్రాథమిక సౌకర్యాలు లేకపోవడంతో విద్యార్థులు చెట్ల కింద, వరండాల్లో, కమ్యూనిటీ భవనాల్లో తరగతులకు హాజరవుతున్నారంటూ ప్రచురితమైన వార్త ఆధారంగా కమిషన్ సుమోటోగా కేసును స్వీకరించింది. కమిషన్ ఆదేశాల మేరకు ఆదిలాబాద్, జనగాం, నల్గొండ, సూర్యాపేట జిల్లాల జిల్లా విద్యాశాఖాధికారుల నుంచి నివేదికలు అందాయి. ఆయా నివేదికలను పరిశీలించగా పలు ప్రభుత్వ పాఠశాలల్లో శిథిలావస్థలో ఉ న్న తరగతి గదులు, మరమ్మతులు అవసరమైన తరగతి గదులు, మరుగుదొడ్ల కొరత వంటి మౌలిక వసతుల లోపాలు ఉన్నట్లు వెల్లడైంది. నల్గొండ జిల్లా, నిడమనూరు మండలం, ఊట్కూర్ గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాశాఖాధికారి స్వయంగా పరిశీలించినట్లు నివేదికలో పేర్కొన్నారు.

# తెలంగాణ పెట్టుబడులను అడ్డుకునే కుట్ర

(మొదటి పేజీ తరువాయి)

విదేశీ పెట్టుబడుల ఆక ర్షణ ద్వారా తెలంగాణ ఆర్థిక పురోభివృద్ధి దిశగా వెళ్లాలనేదే తమ యోచన అని పేర్కొ న్నారు. మోదీ ఇంకా గుజరాత్ ముఖ్యమంత్రిలానే వ్యవహరిస్తున్నారని.. దేశానికి ప్రధా న మంత్రిగా వ్యవహరించడం లేదని సీఎం విమర్శించారు. గుజరాత్ నేతలు తెలంగాణ అభివృద్ధిని అడ్డుకుంటున్నారని విరుచుకుపడ్డారు. గుజరాత్ ఆధిపత్యానికి ఇదే నిదర్శనమని చెప్పుకొచ్చారు. గుజరాత్ సీఎంకు అనుమతి ఇచ్చి.. తెలంగాణ సీఎం పర్యటనకు నిరాకరించడం 4కోట్ల తెలంగాణ ప్రజలకు జరిగిన అవమానం అన్నారు. ఇది స్పష్టమైన రాజకీయ వివక్ష, రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకో వడమేనన్నారు. వైబ్రెంట్ గుజరాత్ పేరుతో ఆ రాష్ట్ర సీఎం అమెరికాలో ర్యాలీలు చేశా రని, పెట్టుబడుల కోసం ఎనిమిది రోజులు అక్కడ పర్యటించిన విషయాన్ని ఈ సంద ర్భంగా రేవంత్ గుర్తు చేశారు. గుజరాత్ సీఎంకు అనుమతి ఇచ్చి.. తమ పర్యటనను ఎందుకు అడ్డుకున్నారో కేంద్రం సమాధా నం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్రం పదే పదే తెలంగాణ వ్యతిరేక భావజాలాన్ని ప్రదర్శిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రానికి వచ్చే పెట్టుబడులను గుజరాత్‌కు మళ్లించుకొనేందుకు కుట్రలు చేశారంటూ మండిపడ్డారు. టీబీజేపీ నేతలు వ్యక్తిగత ఆరోపణలు చేస్తున్నారని సీఎం మండిపడ్డారు. విచక్షణ కోల్పోయి ప్రభుత్వం, తన అధికారిక పర్యటనలపై బీజేపీ నేతలు ఇష్టానుసారం మాట్లాడుతున్నారని ఫైర్ అయ్యారు. బీజేపీ నేతలపై ఆరోపణలు చేయదలచుకోలేదని.. ఎందుకంటే వారికి ఆ స్థాయి లేదంటూ వ్యా ఖ్యానించారు. పెట్టుబడుల సాధన కోసం గతంలో నూ విదేశీ పర్యటనకు వెళ్లామని వివరించారు. ఢిల్లీ లో ఉన్న కొందరు బీజేపీ నేతలు కేంద్రాన్ని తప్పుదోవ పట్టించారని ఆరోపించారు. తన అధికారిక పర్యటనపై కేంద్రానికి అవాస్తవాలు చెప్పారని మండిపడ్డారు. 'మేము ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళ్తున్నాం. నా పర్యటన పూర్తి వివరాలు కేంద్రానికి ఇచ్చాం. విద్య, క్రీడల్లో విదేశీ పెట్టుబడులను ఆకర్షించాలని సంకల్పించాం. అమెరికా పర్యటనలో ప్రఖ్యాత యనివర్సిటీలు, పెట్టుబడిదారులను కలుస్తామని కేంద్రానికి చెప్పాం. రాజకీయ కారణాల వల్ల అనుమతి నిరాకరిస్తున్నట్లు కేంద్ర విదేశాంగశాఖ మాకు బదులిచ్చిందన్నారు. అందుకే ఇంగ్లండ్ పర్యటనకు అనుమతి ఇచ్చారు.. అమెరికా పర్యటనను ఎందుకు తిరస్కరించారని ప్రశ్నించారు. గుజరాత్ సీఎంకి అమెరికా, కెనడా పర్యటనలకు అనుమతిచ్చారు. నా పర్యటనను అడ్డుకోవడం తెలంగాణ ప్రజలను అవమానించడమే. తిరస్కరణకు రాజకీయ కారణాలు చెబుతున్నారంటూ ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు.టీబీజేపీ ఎంపీలు గుజరాత్‌ను సపోర్ట్ చేస్తున్నారా? టీబీజేపీ ఎంపీలకు తెలంగాణ అభివృద్ధి అవసరం లేదా? అని ప్రశ్నించారు. 'నా పర్యటనను అడ్డుకోవడమంటే.. తెలంగాణ అభివృద్ధిని అడ్డుకోవడమే. నా పర్యటనను అడ్డుకోవడం తెలంగాణపై వివక్ష చూపించడమే. నా పర్యటనను అడ్డుకున్నారు.. మా లక్ష్యాలను అడ్డుకోలేరు. నాది చాటుమాటు పర్యటన కాదు.. అధికారిక పర్యటన. విదేశాల్లో ఉండగా స్పందిస్తే.. దేశద్రోహి అనేవారు. అందుకే ఇక్కడికి వచ్చి కేంద్రం వైఖరిపై మాట్లాడుతున్నా. ఏ విదేశీ పర్యటన అయినా భారత ఎంబసీ పర్యవేక్షిస్తుంది. మా పర్యటన వివరాలను వారే కేంద్రానికి తెలియజేస్తారు. ఇందులో రహస్యం ఏముంది' అని ప్రశ్నించారు. కేంద్రానికి తెలంగాణ అంటే చులకన, చిన్నచూపు అంటూ రేవంత్ వ్యాఖ్యానించారు. తన పర్యటనను అడ్డుకోవడం పూర్తిగా వివక్షే అని అన్నారు. ఈ అంశాన్ని రాహుల్, ఖర్గే పార్లమెంట్‌లో ప్రస్తావిస్తారని తెలిపారు. విదేశాంగశాఖ అధికారి బీజేపీలో చేరడం మంచిదని హితవుపలికారు. కాంగ్రెస్ సీఎంననే తన పర్యటనను అడ్డుకున్నారని ఆరోపించారు. మెట్రో సహా చాలా అంశాల్లో కేంద్రం సహకరించట్లేదన్నారు.

సబ్ కా సాత్, సబ్ కా వికాస్ అంటే ఇదేనా అని ప్రశ్నించారు. మోదీకి బీజేపీ పాలిత రాష్ట్రాలు తప్ప.. ఇతర ప్రాంతాల అభివృద్ధి అవసరం లేదన్నారు. కేంద్రం వివక్షను సహించేది లేదని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కేంద్రం నన్ను అడ్డుకున్నా. నా లక్ష్యాన్ని అడ్డుకోలేదన్నారు. డిసెంబర్‌లో ఫ్యూచర్ సిటీలో పెట్టుబడుల సదస్సు నిర్వహిస్తాం. హైదరాబాద్‌లో పెట్టుబడులకు గల అవకాశాలను వివరిస్తాం. తెలంగాణ అభివృద్ధిని అడ్డుకోవాలని గుజరాత్ నాయకత్వం కుట్ర చేస్తోంది. మన రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా అడ్డుకోవడమే వారి లక్ష్యం. తెలంగాణపై గుజరాత్ ఆధిపత్యాన్ని అందరూ ఖండించాలి. ప్రధాని మోదీ గుజరాత్‌కు బ్రాండ్ అంబాసిడర్ మాదిరిగా వ్యవహరిస్తున్నారు. భారత్‌కు వచ్చే పెట్టుబడులన్నీ గుజరాత్‌కు రావాలని మోదీ చూస్తున్నారు. తెలంగాణ సీఎం పర్యటనను అడ్డుకోవడం గురించి పార్లమెంటులో లేవనెత్తుతాం. దీన్ని వదిలిపెట్టేది లేదు. మమ్దానీ న్యూయార్క్ ప్రజలు ఎన్నుకున్న మేయర్. ఆయనేవి అసాంఘిక శక్తికాదు కదా అని అన్నారు. నరేంద్ర మోదీ ప్రధానిగా పాక్ వెళ్లి ఆయన మిత్రుడితో కలిసి బిర్యానీ తిని రాలేదా? మేం మాత్రం పెట్టుబడుల కోసం అమెరికా వెళ్లకూడదా? మోదీ ప్రధాని అయ్యాక ప్రజాస్వామ్యం సన్నగిల్లింది. నిరంకుశత్వం పెరిగింది.

మోదీ వైఖరి ప్రజాస్వామ్య స్ఫూర్తికి విఘాతం.. ఆయన వైఖరితో కేంద్ర, రాష్ట్ర సంబంధాలు దెబ్బతింటున్నాయి. బీఆర్ఎస్ నేతలు హరీశ్, కేటీఆర్, కవిత పిల్లలు విదేశాల్లో చదువుకుంటున్నారు. వారికి అమెరికా పర్యటనలకు అనుమతులు వస్తున్నాయి. సీఎంగా నా పర్యటనకు మాత్రం అనుమతి ఇవ్వడంలేదు. నేనూ హార్వర్డ్ యనివర్సిటీలో చదివాను. ఒప్పందాల విషయంలో అమెరికా నుంచి నాకు ఆహ్వానం ఉందన్నారు. ఈ ప్రెస్‌మీట్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# క్రమశిక్షణ కమిటీకి కొండా వ్యవహారం

**హైదరాబాద్, ఆగస్టు 24 (వార్తా వేదిక సూర్య):**

కాంగ్రెస్ పార్టీ నియమాలకు నేతలంతా కట్టుబడి ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. మంత్రి కొండా సురేఖకు టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ షోకాజ్ నోటీసుల అంశంపై విడియా ప్రతినిధులు ప్రశ్నించగా సీఎం స్పందించారు. పార్టీలోని నేతల క్రమశిక్షణ వ్యవహారాల గురించి నేను చర్చించను. ఆ విషయాన్ని క్రమశిక్షణ కమిటీ చూసుకుంటుంది. అన్నీ పరిశీలించి కమిటీ చర్యలు తీసుకుంటుందని రేవంత్‌రెడ్డి అన్నారు. విడియా సమావేశం అనంతరం అందుబాటులో ఉన్న మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సీఎం సమావేశమయ్యారు. ఈ భేటీలో రాష్ట్రంలో జరిగిన తాజా రాజకీయ పరిణామాలు, ఇతర అంశాలపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. మంత్రి కొండా సురేఖ అంశంపై ఎవరూ మాట్లాడొద్దని.. ఇకపై ఆ విషయాన్ని పార్టీ అధిష్ఠానం చూసుకుంటుందని చెప్పారు. సెప్టెంబర్ 7 నుంచి అసెంబ్లీ సమావేశాలు నిర్వహించనున్నట్లు సీఎం తెలిపారు. నీటి ప్రాజెక్టుల నిర్మాణానికి సంబంధించిన భూసేకరణను నిర్లక్ష్యం చేయొద్దని నేతలకు దిశానిర్దేశం చేశారు. పెండింగ్ భూసేకరణ, ఆరఅండఆర్ నిధులను వెంటనే విడుదల చేస్తామన్నారు. ప్రతి ఒక్కరూ నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టిసారించాలన్నారు. అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించి పెండింగ్ భూసేకరణ పనులు వేగంగా పూర్తి చేయాలన్నారు. భూసేకరణపై నిర్లక్ష్యం వహిస్తే ఎప్పటికీ ప్రాజెక్టులు పూర్తి కావన్నారు. భూసేకరణ, ఫారెస్టు క్లియరెన్సులకి సంబంధించి నిధులను వెంటనే మంజూరు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ప్రతీ ఒక్కరూ నియోజకవర్గ అభివృద్ధిపై ఫోకస్ పెట్టండని ప్రతినిధులకు సూచించారు. ఈ భేటీలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, విప్‌లు ఆది శ్రీనివాస్, రామచంద్ర నాయక్, బీర్ల ఐలయ్య,వేముల వీరేశం, ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం,వీర్లపల్లి శంకర్, ప్రేమ్ సాగర్‌రావు, నవీన్ యాదవ్, మట్టా రాగమయి, మందల సామేల్, వేద్మ బొజ్జు, కోరం కనకయ్య, లక్ష్మి కాంత రావు,రామ్ దాస్ నాయక్, కడియం శ్రీహరి,డాక్టర్ సంజయ్, బత్తుల లక్ష్మారెడ్డి,మనోహర్ రెడ్డి,తెల్లం వెంకట్ రావు , నాగరాజు, రేవూరి ప్రకాష్ రెడ్డి, మురళి నాయక్, యశస్విని రెడ్డి, ఎంపీ లు కడియం కావ్య, రఘు వీర్ రెడ్డి,అనిల్ కుమార్ యాదవ్, వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్యలు పాల్గొన్నారు.

# ఫుడ్ ప్రాసెసింగ్‌తో పంటలకు విలువ జోడిద్దాం

**నూజివీడు, ఆగస్టు 24 (వార్త వేదిక సూర్య):**

మన రాష్ట్రంలోని వ్యవసాయ, ఉద్యాన ఉత్పత్తులను ప్రాసెసింగ్ చేసి విలువ జోడించే ప్రక్రియను చేపడతామని ముఖ్యమంత్రి చంద్రబాబు రైతులకు పిలుపునిచ్చారు. ఫుడ్ ప్రాసెసింగ్ ప్రక్రియ ద్వారా ఉత్పత్తులకు విలువ పెరిగి రైతులకు ప్రయోజనం కలిగి సంపద సృష్టికి ఆస్కారం ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. మన వ్యవసాయ, ఉద్యాన ఉత్పత్తులు అంతర్జాతీయ మార్కెట్లకు ఎగుమతి చేయాలన్నదే కూటమి ప్రభుత్వ ఆలోచన అని సీఎం స్పష్టం చేశారు. ఏలూరు జిల్లా ముసునూరు వద్ద గార్మె పాప్ కార్నికా నాన్ జీఎంఓ హైబ్రీడ్ మెయిజ్ విత్తనాలను ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, గవర్నర్ అబ్దుల్ నజీర్‌తో కలిసి ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. గార్మె పాప్ కార్నికా సంస్థ ఏర్పాటు చేసి దేశంలోనే అతిపెద్ద జన్యుమార్పిడి కాని ఎక్స్ పాండబుల్ పాప్ కార్న్ ప్రాసెసింగ్ యనిట్‌ను ఉపరాష్ట్రపతితో కలిసి ఆయన సందర్శించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ..." రైతులపై ఉన్న ప్రేమ, అభిమానంతో ఏలూరు జిల్లాకు వచ్చి రైతులు పండిస్తున్న జన్యుమార్పిడి జరగని మొక్క జొన్న విత్తనాలను ఉపరాష్ట్రపతి ఆవిష్కరించారు. గార్మె పాప్ కార్న్ సంస్థ భారత నేలపైనే దేశీయంగా జన్యుమార్పిడి జరగని విత్తనాలను రైతులతో కలిసి ఉత్పత్తి చేస్తోంది. మన నూజివీడు గడ్డ నుంచే పండే పాప్ కార్న్ మొక్క జొన్న దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాలతో పాటు ఇతర దేశాలకూ ఎగుమతి అవుతుంది. గార్మె పాప్ కార్న్ దేశంలోనే అతిపెద్ద పాప్ కార్న్ ఉత్పత్తి సంస్థగా అవతరించింది. ఈ సంస్థ ప్రతినిధుల్ని అభినందిస్తున్నాను. 17,500 మంది రైతులతో 40 వేల ఎకరాల్లో ఈ నాన్ జీఎంఓ హైబ్రీడ్ మొక్కజొన్న ఉత్పత్తి చేస్తున్నారు. నూజివీడు సవిపంలోని ముసునూరు వద్ద దేశంలోనే అతిపెద్ద పాప్ కార్న్ ప్రాసెసింగ్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయటం సంతోషదాయకం. దేశవ్యాప్తంగా పాప్ కార్న్ ఉత్పత్తిలో 70 శాతం వాటాను కలిగి ఉన్న గార్మె సంస్థకు అభినందనలు. యాంత్రీకరణ, విత్తనాలు, సాగులో సాంకేతికత, రైతుల నుంచి మొక్క జొన్న కొనుగోలు ఇలా అన్నీ వ్యవస్థీకృతంగా ఉన్నాయి. ఇప్పటి వరకూ మనం కొనుగోలు చేసిన పాప్ కార్న్‌పై పెద్ద ఎత్తున బ్రెజిల్ సహా ఇతర దేశాలకు వెళ్లింది. ఇక నుంచి మన దేశంలోనే ఈ సంపద ఉంటుంది. ఒక్క ఆసియానే కాదు గ్లోబల్ మార్కెట్ కు కూడా మన పాప్ కార్న్ ఎగుమతి కావాలి. ఆంధ్రా పాప్ కార్న్, అరకు కాఫీ తాగేలా రైల్వే స్టేషన్లలోనూ కౌంటర్లు ఏర్పాటు చేసేలా చర్యలు చేపడతాం. కొండవీటి కొయ్య బొమ్మలు లాంటి స్వదేశీ ఉత్పత్తులు ప్రపంచ మార్కెట్లకు వెళ్లాలి. కేంద్రం, రాష్ట్రంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వాలు వ్యవసాయాన్ని ఆర్థిక శక్తిగా, రైతుల్ని ఎంట్రప్రెన్యూర్లుగా చూస్తున్నాం. రైతులు ఉత్పత్తి చేసిన పంటలకు విలువ జోడించి ఎగుమతి చేయాలన్నదే మా లక్ష్యం. పసుపు, మిరప, మొక్క జొన్న, ఆక్వా తదితర ఉత్పత్తులు అంతర్జాతీయ మార్కెట్‌కు చేరాలి. వ్యవసాయ, ఉద్యాన ఉత్పత్తులను ప్రాసెస్ చేసి విలువ జోడించి ఓ మంచి బ్రాండ్‌తో అంతర్జాతీయ మార్కెట్లకు తరలిద్దాం. అప్పుడే విలువ పెరిగి రైతులకు ప్రయోజనం కలుగుతుంది." అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.'ప్రస్తుతం మన రాష్ట్రంలో ఉత్పత్తి అవుతున్న వాటిలో కేవలం 10 శాతం మాత్రమే ప్రాసెసింగ్ చేయగలుగుతున్నాం. ప్రాసెసింగ్ పెంచితే అధిక సంపదను ఆర్జించే ఆవకాశం ఉంటుంది. ప్రత్యేకించి యువత ఈ రంగంపై దృష్టి పెట్టాలి. ప్రతి కుటుంబంలో ఓ పారిశ్రామిక వేత్త రావాలి. మన వద్ద ఉత్పత్తి అయ్యే వాటిని గ్లోబల్ ప్రొడెక్టుగా అభివృద్ధి చేయాలి. ఆహారపు అలవాట్ల అనుగుణంగా పంటలు కూడా మారాలి. నూజివీడు వద్ద ఇప్పుడు పామాయిల్, కోకో ఆక్వా లాంటి వాణిజ్య పంటలు పెరిగాయి. వ్యవసాయంతో పాటు ఉద్యాన పంటల్లో మనం అగ్రగామిగా మారాం. వచ్చే 20'30 ఏళ్లలో ఎలాంటి పంటలు ఉండాలి, ఎలాంటి ఆర్థిక వ్యవస్థ ఉండాలో మనం నిర్దేశించు కుందాం. రాయలసీమను కూడా ఉద్యాన పంటల హబ్ గా మార్చేలా కార్యాచరణ చేపట్టాం. రూ.1 లక్ష కోట్ల వ్యయంతో ప్రభుత్వ, ప్రైవేటు పెట్టుబడులతో రాయలసీమను అభివృద్ధి చేస్తున్నాం. రూ.35 వేల కోట్లతో 36 సాగు ప్రాజెక్టులను ప్రాధాన్యతా క్రమంలో పూర్తిచేస్తాం. ఈ ఏడాది ఎల్ నినో ప్రభావం ఉన్నా గోదావరి నీటిని కృష్ణా డెల్టాకు తరలించి పంటలను కాపాడాం. చింతలపూడి ప్రాజెక్టును పూర్తి చేస్తే ఈ ప్రాంత భవిష్యత్తు కూడా మారుతుంది. వెలిగొండ ప్రాజెక్ట ను ఈ నెలాఖరులోనే ప్రారంభించి మార్కాపురం, ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాకు నీరు ఇస్తాం. ఎల్ నినో వల్ల నీటి ఎద్దడి తలెత్తే అవకాశం ఉంది. పప్పు ధాన్యాల లాంటి ప్రత్యామ్నాయ పంటలు వేసేలా చర్యలు చేపట్టాం. రైతులు కూడా సహకరించి సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిస్తున్నాను. నీటి భద్రత సాధించి ప్రతి ఎకరాకూ నీరు ఇచ్చేలా చర్యలు చేపడతాం. దేశం అంతా నదుల అనుసంధానం జరిగి నీటి సద్వినియోగం జరగాలన్నది ఎన్డీఏ ప్రభుత్వ ఆలోచన. గోదావరి' కృష్ణా, తుంగభద్ర, పెన్నా' కావేరీ నదులను అనుసంధానించటం ద్వారా 4 రాష్ట్రాల్లో సమస్య పరిష్కారం అవుతుంది. కష్టకాలంలో అన్ని ప్రాంతాల్లో ఆయకట్టు స్థిరీకరణ, తాగునీరు అందించే అవకాశం ఉంటుంది. గంగా, మహానది, గోదావరి నదుల్ని కూడా అనుసంధానించుకుంటే వేల టీఎంసీల నీటిని సద్వినియోగం చేసుకోగలం. అప్పుడు దేశానికి తిరుగులేదు. నీటి భద్రత సాధిస్తే దేశ అభివృద్ధి అన్‌స్టాపబుల్." అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి మంత్రులు నారాలోకేష్, కె. అచ్చెన్నాయుడు, కొలుసు పార్థసారధి తదితరులు హాజరయ్యారు.

# డేటా ఆధారిత పాలన మరింత బలోపేతం

### ఆర్‌టి.జిఎస్‌పై సిఎం చంద్రబాబు సమీక్ష

**అమరావతి, ఆగస్టు 24 (వార్తా వేదిక సూర్య):**

డేటా ఆధారిత పాలనను మరింత బలోపేతం చేయాలని అధికారులను సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారు. సోమవారం రాజధాని అమరావతిలోని సచివాలయంలో ఆయన అధ్యక్షతన రియల్ టైమ్ గవర్నెన్స్ పై ఉన్నతస్థాయి సమీక్ష చేపట్టారు. అలాగే సచివాలయంలో మంత్రులు, అధికారులతో సీఎం సవిక్ష నిర్వహించారు. డేటా, ఎఐ తదితర అంశాల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. 'మన మిత్ర' సేవలపై చర్చించారు. ప్లాట్‌ఫామ్ పని తీరును కూడా సీఎం చంద్రబాబు సవిక్షించారు. పిజిఆరఎస్ ద్వారా ప్రజా ఫిర్యాదుల పరిష్కారంపై సవిక్షించారు. ఆస్పత్రుల డేటా విశ్లేషణపై ఆ శాఖ అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రేషన్లు, రీ'సర్వే అంశాలపై అధికారులకు ఆయన దిశానిర్దేశం చేశారు.రేషన్ పంపిణీ డేటా విశ్లేషణపై అధికారులతో చర్చించారు. రెవెన్యూ, విద్య, వ్యవసాయ శాఖల ఉన్నతాధికారుల హాజరయ్యారు.

# సింగరేణిని కాపాడుకుంటూ.. లాభాల బాటలో నడిపిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

తీసుకోకపోవడం, ఉన్న గనులను మసివేయడం వల్ల సింగరేణికి తీవ్ర నష్టం జరిగిందన్నారు. ఐదారు సంవత్సరాల్లో సంస్థ మతపడే పరిస్థితి రాకూడదనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, క్యాబినెట్ మంత్రులు గట్టి పట్టుదలతో నైని కోల్ బ్లాక్‌ను సాధించామని చెప్పారు. 2013లో యపీఏ ప్రభుత్వం సింగరేణికి రీ'అసైన్ చేసిన తాడిచర్ల'2 కోల్ బ్లాక్ విషయాన్ని కేంద్రంతో మాట్లాడి మైనింగ్ లీజు దక్కించుకోవడంలో ప్రభుత్వం సఫలమైందని తెలిపారు. అంతేకాకుండా జెన్కోను ఒప్పించి, సింగరేణికి వేలంలో మణుగూరు డిప్ సైడ్ బ్లాక్ '2 దక్కేలా కృషి చేశామన్నారు. ఒడిశాలోని 'నైనీ' బ్లాక్ సమస్యల పరిష్కారానికి స్వయంగా వెళ్లి స్థానిక ప్రజాప్రతినిధులతో మాట్లాడి మార్గం సుగమం చేశామని వెల్లడించారు. ప్రపంచవ్యాప్తంగా విద్యుత్ ఉత్పత్తిలో సోలార్, విండ్ వంటి ప్రత్యామ్నాయ మార్గాలు అందుబాటులోకి వస్తుండటంతో భవిష్యత్తులో థర్మల్ పవర్ డిమాండ్, బొగ్గు వినియోగం తగ్గే అవకాశం ఉందన్నారు. కేవలం బొగ్గుపైనే ఆధారపడితే సింగరేణి కూడా ఒకప్పటి వెనుకబడిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అందుకే ప్రపంచ మార్పులకు అనుగుణంగా కాపర్, గ్రాఫైట్, లిథియం, కోబాల్ట్ వంటి 'క్రిటికల్ మినరల్స్' (కీలక ఖనిజాలు) మైనింగ్ వైపు సింగరేణిని ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. అంతర్జాతీయ అవకాశాలను అధ్యయనం చేసేందుకు సౌత్ ఆఫ్రికా, బ్రెజిల్, ఆస్ట్రేలియా, చిలీ వంటి దేశాల కోసం అంతర్జాతీయ కన్సల్టెంట్లను నియమించామని డిప్యూటీ సీఎం చెప్పారు. ఇప్పటికే కర్ణాటకలోని ఒక గోల్డ్ మైన్ వేలంలో పాల్గొని సాధించామని, ఆ గని ద్వారా భవిష్యత్ లో అక్కడ మైనింగ్ చేస్తే సింగరేణికి నిరంతరం రాయల్టీ లేదా ఆదాయం వస్తుందన్నారు. ప్రస్తుతం సింగరేణిలో 43,000 నుండి 45,000 మంది శాశ్వత ఉద్యోగులు, మరో 30,000 మంది కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ సిబ్బంది పనిచేస్తున్నారని గుర్తుచేశారు. రాష్ట్రంలో, దేశంలో, ప్రపంచంలో ఎక్కడైనా సరే మైనింగ్ బ్లాక్‌లను దక్కించుకునేలా ముందుకు వెళ్లాలన్నారు. 100 ఏళ్లకు పైగా అనుభవం ఉన్న సింగరేణి సంస్థను అంతర్జాతీయ స్థాయిలో అత్యుత్తమ సంస్థగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు. ప్రతీ ఒక్కరూ సమష్టిగా పనిచేసి కంపెనీని ఉన్నతస్థాయిలో నిలపడానికి సహకరించాలన్నారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమర్థవంతమైన, డైనమిక్ నాయకత్వంలో సింగరేణి సంస్థ కొత్త గనుల ప్రారంభం, వ్యాపార విస్తరణ మరియు నూతన ప్రాజెక్టులతో శరవేగంగా ముందుకు సాగుతోందని సాగునీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి కొనియాడారు. భవిష్యత్తులో సింగరేణిని దేశంలోనే అత్యుత్తమ ప్రభుత్వ రంగ సంస్థల్లో ఒకటిగా నిలిపేందుకు తమ ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని మంత్రి తెలిపారు. సింగరేణి గొప్పతనాన్ని ఎన్నో వేదికలపై ప్రశంసించానని ఆయన గుర్తుచేసుకున్నారు. సింగరేణి మన మందరం గర్వపడాల్సిన ప్రతిష్టాత్మకమైన సంస్థ అని అభివర్ణించారు. సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం అధ్యక్షులు వాసిరెడ్డి, ప్రాతినిధ్య కార్మిక సంఘం సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్, అధికారుల సంఘం అధ్యక్షులు లక్ష్మిపతి గౌడ్‌లు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సింగరేణి కోసం అతికీలకమైన నైనీ బొగ్గు బ్లాక్ సాధన కోసం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిభట్టి విక్రమార్క స్వయంగా ఒడిశా వెళ్లి అక్కడ ముఖ్యమంత్రిని, స్థానిక ప్రజా ప్రతినిధులను, ప్రజలను కలిసి వారందరినీ ఒప్పించి అన్ని అనుమతులు సాధించారని కొనియాడారు. ఆయన కృషి ఫలితంగా గత ఏడాది నైనీ బొగ్గు బ్లాక్ నుంచి ఉత్పత్తి ప్రారంభమైందని, రాష్ట్ర ఇంధన అవసరాల కోసం ఈ నెలలో తొలి బొగ్గు రేకును సింగరేణికి కూడా రవాణా చేయడం సాధ్యమైందన్నారు. అదే సమయంలో 2013లో యపీఏ ప్రభుత్వ కేటాయించిన తాడిచెర్ల '2 బొగ్గు బ్లాక్‌కు మైనింగ్ లీజు సాధించడంలోనూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ప్రత్యేక కృషి చేశారని ప్రశంసించారు. అదే సమయంలో బొగ్గు గనుల వేలంలో పాల్గొనకుండా గత బీఆరఎస్ పాలకులు సింగరేణిని అడ్డుకోవడం వల్ల కంపెనీ మనుగడకు కీలకమైన రెండు కీలక గనులను సంస్థ చేజార్చుకుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా ప్రభుత్వంలో సింగరేణిలో బొగ్గు బ్లాక్‌ల వేలంలో పాల్గొనడానికి సింగరేణికి అనుమతి ఇవ్వడం వల్ల ఇటీవలే మణుగూరు డిప్‌సైడ్ '2 బ్లాక్‌ను సింగరేణి చేజిక్కించుకుందని వారు వివరించారు. కర్ణాటకలో బంగారం, రాగి ఖనిజ అన్వేషణ లైసెన్స్ కూడా సింగరేణి దక్కించుకోవ డంలో ప్రజా ప్రభుత్వంలో సింగరేణి సాధించిన మరో విజయ మన్నారు. అదే సమయంలో కార్మికుల సంక్షేమానికి అనేక చర్యలు తీసుకోవడం అభినందనీయమన్నారు. కాంట్రాక్టు కార్మికులకు బోనస్ పంపిణీ చరిత్రాత్మకమన్నారు. డిపెండెం ట్ ఉద్యోగాల్లో గరిష్ట వయోపరిమితిని 35 ఏళ్ల నుంచి 40 ఏళ్లకు పెంచడం వల్ల వందల మంది లబ్దిపొందారన్నారు.

# శాసనసభ కమిటీలకు ఎంతో ప్రాధాన్యం

**హైదరాబాద్, ఆగస్టు 24 (వార్తా వేదిక సూర్య):**

ప్రజాస్వామ్య వ్యవస్థలో శాసనసభ కమిటీలకు ఎంతో ప్రాధాన్యత ఉన్నదని,ప్రభుత్వ శాఖల పనితీరును సవిక్షిస్తూ ప్రజలకు సంక్షేమ పథకాలు సమర్థవంతంగా చేరేలా చూడడంలో కమిటీలు కీలక పాత్ర పోషిస్తాయని చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై కమిటీలు నిత్యం మానీటరింగ్ చేస్తూ, ప్రభుత్వానికి సలహాలు సూచనలు అందించాలన్నారు. మైనారిటీల విద్య, ఉపాధి, ఆరోగ్యం, సామాజిక సంక్షేమం వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించి వారికి అందుతున్న ప్రభుత్వ పథకాలు, నిజమైన ప్రయోజనాలను అందించేలా చూడాల్సిన బాధ్యత ఈ కమిటీపై ఉన్నదన్నారు. క్షేత్ర స్థాయిలో పర్యటనలతో పాటుగా, అధికారుల ద్వారా తగు సమాచారాన్ని తెప్పించుకుని షెడ్యూల్ కులాలకు సంబంధించిన పథకాల అమలులో లోటుపాట్లను సవిక్షించి ప్రభుత్వానికి తగు సూచనలు చేయాలన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కు అనుగుణంగా ఖర్చుపై సమగ్రంగా వివరణలను తీసుకోవాలన్నారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ.. తాను కూడా 2008 లో షెడ్యూల్ కులాల కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించానన న్నారు. తెలంగాణ ఎప్పటినుంచో 'గంగా' జమున తెహజీ బ' కు ఒక గొప్ప ప్రతీకగా నిలుస్తోంది. హిందువులు, ము స్లిములు, క్రిష్టియన్లు, ఇతర మైనారిటీ సోదరులు తరతరాలుగా ఒకే కుటుంబ సభ్యుల్లా కలిసి జీవిస్తూ, పండుగలు, భాషలు, ఆహారం, సంస్కృతులను పంచుకుంటూ, అన్నింటికంటే ముఖ్యంగా ప్రేమ, విశ్వాసాలతో ముందుకు సాగుతున్నారన్నారు. రాష్ట్ర జనాభాలో 18 శాతం ఉన్న షెడ్యూల్ కులాల జనాభా ఉన్నారు. ఈ కమిటీ షెడ్యూల్ కు లాల అభ్యున్నతి, సంక్షేమం కొరకు పనిచేస్తూ వారి ప్రాథమిక అవసరాలను గుర్తించి, అందుకు అవసరమైన ప్రణాళికలను రూపొందించాలని సూచించారు. కమిటీ సభ్యులు తమ అనుభవం, అవగాహనతో అధికారులతో కలిసికట్టుగా పనిచేసి ప్రజాప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సాధించడానికి, మైనారిటీలు, వెనుకబడిన తరగతుల అభివృద్ధికి కృషి చేస్తారని ఆశిస్తున్నట్లు వెల్లడించారు.



# రంగారెడ్డి



## శ్రీరాజరాజేశ్వరి ఆలయాన్ని దర్శించుకున్న మంద జగన్ కుటుంబ సభ్యులు

సికింద్రాబాద్, ఆగస్టు 24(వార్త వేదిక సూర్య)

శంకర్‌పల్లి మండలం చందిప్ప గ్రామంలో శ్రీ రాజరాజేశ్వరి సమేత శ్రీ బ్రహ్మసూత్ర మరకత లింగేశ్వర స్వామి దేవస్థానం భక్తులకు ఆధ్యాత్మిక కేంద్రంగా నిలుస్తోంది. స్వామివారిని దర్శించుకునేందుకు సోమవారం బౌద్ధనగర్ డివిజన్ మాజీ వార్డు మెంబర్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, సికింద్రాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు, సికింద్రాబాద్ ఎస్సి, ఎస్టి, బిసి మైనారిటి సెల్ ప్రెసిడెంట్ మంద జగన్ కుటుంబ సభ్యులతో కలిసి ఆలయాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా మంద జగన్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలందరికి ఆ యొక్క స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.

## 1977-78 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం

సూరారం వార్త వేదిక సూర్య ప్రతినిధి ఆగస్టు 24 :



మేడ్చల్ జిల్లా దుండిగల్ జిల్లా పరిషత్ హైస్కూల్లో చదువుకున్నటువంటి విద్యార్థులు,సూరారంలో ఉన్న నార్త్ సిటీ హైస్కూల్లో,48 , 49ఏళ్ల తర్వాత కలుసుకోవడం హ ర్షం వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ క్లాసులో 22 మంది విద్యార్థులు ఉండగా ఈ సమావేశానికి 11 మంది విద్యార్థులను హాజరయ్యారు. వారిలో వచ్చిన అందరికీ శాలువాతో సన్మానించారు. అప్పటి చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తుచేసుకొని నవ్వుకో వడం, మునుముందు సీనియర్ సిటిజియన్ అయిన మనం ఆరు నెలలకు ఒకసారి కలుసుకోవాలని నిర్ణయించుకున్నారు. మేము చదువుకున్న పాఠశాల దుండిగల్లో, జరుపుకోవాలని తీర్మానించుకున్నారు.చాలా ఏళ్ల తర్వాత మొదటిసారిగా సామాజిక పర్యావరణ ప్రేమికుడు కోలా రవీందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. రవీందర్ ముదిరాజ్ మాట్లాడుతూ మనమంతా చదువులో వెనుకబడి ఉన్న సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకున్నామని వ్యాపారపరంగా ఉద్యోగపరంగా వ్యవసాయపరంగా నిలదీప్పుకొని మన పిల్లలను ఉన్నత చదువులు చదివించడం చాలా చాలా ఆనందదాయకం కొందరి పిల్లలు విదేశాల్లో ఉన్నారంటే , తల్లిదండ్రులు చదువు చెప్పిన గురువుల యొక్క ఆశీర్వాదం అని మనం గ్రహించాలిఅని, నేను ఇప్పటికీ మా అమ్మ నాన్నవద్దనే ఉన్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ విద్యారన్య పాఠశాల విద్యార్థులకు రాష్ట్రస్థాయి క్రీడల్లో గోల్డ్ మెడల్స్

మొయినాబాద్ మున్సిపాలిటీ ఆగస్టు 24 (వార్త వేదిక సూర్య )




క్రీడల్లో నైపుణ్యం వల్ల శారీరకంగా, మానసికంగా ధృఢంగా ఉంటూ విద్యతో పాటు అన్ని రంగాల్లో అవలీలగా విజయాలు సాధిస్తారని శ్రీ విద్యారణ్య ఇంటర్నేషనల్ పాఠశాల ప్రిన్సిపల్ రమా విశ్వనాథన్ అన్నారు. మహబూబ్ నగర్ లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో ఇటీవల ఖేల్ ఖూద్ పేరుతో రాష్ట్రస్థాయి క్రీడ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో బండ్లగూడ జాకెట్ లోని శ్రీ విద్యారణ్య ఇంటర్నేషనల్ పాఠశాల విద్యార్థులు ఏకంగా ఆరు బంగారు పథకాలు సాధించారు. అండర్ 17 బ్యాడ్మింటన్ లో లక్షిత రెడ్డి బంగారు పతకం సాధించింది. 100, 400 మీటర్ల పరుగు పందెంలో చతుర్, వాలీబాల్ లో ప్రజ్ఞా బృందం, చదరంగంలో ఏకాంక్ష్ లు రాణించి బంగారు పతకాలు సాధించారు. ఈ సందర్భంగా సోమవారం పాఠశాలలో విద్యార్థులను పాఠశాల కార్యదర్శి విశ్వేశ్వరరావు, ప్రిన్సిపల్ విశ్వనాథన్లు అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరి జీవితంలో చదువుతోపాటు క్రీడలు ముఖ్య భూమికగా ఉండాలన్నారు. క్రీడల్లో రాణిస్తే ఉత్తేజంగా ఉంటూ చదువులోనూ, జీవితంలోని విజయాలు సులువుగా సాధిస్తారు అన్నారు. విద్యార్థుల్లో ప్రతిభను గుర్తించి వారికి ప్రోత్సహిస్తూ చేయూతని ఇవ్వడంలో తాము ఎల్లప్పుడూ ముందుంటామన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడా ఉపాధ్యాయులు కార్తీక్, సంజీవ్, నాయక్, చారి, శైలజ తదితరులు ఉన్నారు.

# సభ్యుల ఆర్థిక భరోసాకు సత్యసాయి పొదుపు సంఘం మరింత కృషి

**- నిబంధనల మేరకు రుణ సౌకర్యాలు విస్తరణ.. ఎల్ఆర్ఎస్ రూ.2 లక్షలకు పెంపు**

**- గరిష్ట రుణ పరిమితి రూ.5 లక్షలకు సభ్యుల ఆమోదం**



రాజేంద్రనగర్, ఆగస్టు 24 ( వార్త వేదిక సూర్య ) :

సభ్యుల ఆర్థిక అభివృద్ధికి అండగా నిలుస్తూ, వారి అవసరాలకు అనుగుణంగా మరింత మెరుగైన సేవలు అందించేందుకు సత్యసాయి పరస్పర సహాయక సహకార పొదుపు సంఘం కృషి చేస్తుందని సంఘం అధ్యక్షుడు పగిడిమర్రి సూర్యనారాయణ తెలిపారు. కాటేదాన్ డివిజన్ పరిధిలోని మార్కండేయ నగర్‌లో ఆదివారం నిర్వహించిన సంఘం 26వ వార్షిక సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు.

సభలో వార్షిక నివేదికను సభ్యులకు అందజేసి, ఆదాయ వ్యయాలు, లావాదేవీలు, ఆడిట్ నివేదికలను వివరించారు. సభ్యుల సందేహాలు, అభ్యంతరాలను నివృత్తి చేసిన అనంతరం గత ఆర్థిక సంవత్సరం లావాదేవీలు, ఆడిట్ నివేదికలకు సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. 20 మంది సభ్యులతో ప్రారంభమైన సత్యసాయి పొదుపు సంఘం ప్రస్తుతం 670 మంది సభ్యులకు సేవలందిస్తోందని సూర్యనారాయణ తెలిపారు. 2025 ఏప్రిల్ 1 నాటికి రూ. 5.13 కోట్ల ప్రారంభ లావాదేవీలతో ప్రారంభమైన సంఘం, 2025–26 ఆర్థిక సంవత్సరంలో రూ. 55.86 లక్షల వృద్ధిని సాధించి, 2026 మార్చి 31 నాటికి రూ. 5.69 కోట్లకు పైగా టర్నోవర్ సాధించినట్లు వెల్లడించారు. సంఘ వ్యవస్థాపక సలహాదారు గద్దె యాదగిరి ప్రవేశపెట్టిన ప్రతిపాదనలపై సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. ప్రస్తుతం రూ. 1 లక్షగా ఉన్న ఎల్ఆర్ఎస్ పరిమితిని రూ. 2 లక్షలకు పెంచడంతో పాటు, గరిష్ట రుణ పరిమితిని రూ. 5 లక్షలకు పెంచే ప్రతిపాదనకు సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. మొండి బకాయిల వసూళ్లకు న్యాయ సలహాదారుని నియమించడంతో పాటు, బకాయిదారుల వివరాలను వార్షిక నివేదికలో పారదర్శకంగా పొందుపరచాలని నిర్ణయించారు. పదవీ విరమణ చేసే సభ్యులకు, వారు రుణం పొందిన సమయంలో చెల్లించిన ఎల్ఆర్ఎస్ మొత్తాన్ని నిబంధనల మేరకు తిరిగి చెల్లించేందుకు సభ్యులు ఆమోదం తెలిపారు. అలాగే పదవీ విరమణ పొందే సభ్యులకు సంఘం తరఫున రూ. 1,116 గ్రాంట్‌గా అందజేయాలని తీర్మానించారు. సత్యసాయి కళ్యాణ మండపం నిర్మాణంపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు పాలకవర్గం సమాధానమిచ్చింది. దేవాలయం వద్ద రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంబంధించిన ప్రయత్నాలు ప్రణాళిక దశకు చేరుకున్నాయని, టెండర్ ప్రక్రియ పూర్తైన అనంతరం కళ్యాణ మండప నిర్మాణానికి అయ్యే వ్యయంపై చర్చించి కాంట్రాక్టర్ ఎంపిక ప్రక్రియ చేపడతామని వెల్లడించింది. వేదవ్యాస్ అండ్ అసోసియేట్స్ చార్టర్డ్ అకౌంటెంట్స్ నివేదికను ఆడిటర్ వెంకటేష్ సభ్యులకు వివరించారు. కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు మునగపాటి విష్ణు, ప్రధాన కార్యదర్శి కోట శ్యామ్ కుమార్, సంయుక్త కార్యదర్శి శిరందాసు నరేందర్, కోశాధికారి కోట పవన్ కుమార్, పగిడిమర్రి వాసు, వీడెం రమేష్, పాలకవర్గ సభ్యులు కైరంకొండ శంకర్, కర్నాటి శ్రీనివాస్, గంజి ధనంజయ్, బాత్కు విజయ్ కుమార్, బోనకుర్తి రాము, పూల పద్మమ్మ, గంజి నాగమణి, అకౌంటెంట్ శ్రీరామ్ రాజుతో పాటు సభ్యులు పాల్గొన్నారు.

# ఉద్యాన విద్యార్థులకు క్యాబ్ ఇంటర్నేషనల్ ఆన్‌లైన్ కోర్సులు





**- రైతులు, విస్తరణ అధికారులకు కూడా కోర్సులు అందుబాటులోకి**

రాజేంద్రనగర్, ఆగస్టు 24 ( వార్త వేదిక సూర్య ) :

శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వ విద్యాలయం, క్యాబ్ ఇంటర్నేషనల్ మధ్య అవగాహన ఒప్పందం కుదిరిందని విశ్వవిద్యాలయ ఉపకులపతి డా. డి. రాజిరెడ్డి తెలిపారు. ఈ ఒప్పందం ద్వారా విద్యార్థులకు క్యాబ్ ఇంటర్నేషనల్‌కు చెందిన ఆన్‌లైన్ కోర్సులు అందుబాటులోకి రానున్నాయని చెప్పారు. ఆన్‌లైన్ కోర్సుల ద్వారా విద్యార్థులు తమకు అనుకూలమైన సమయంలో కోర్సులను పూర్తి చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. విద్యార్థుల సాధారణ కోర్సుల పాఠ్యప్రణాళికలో భాగంగా కూడా ఈ కోర్సులను అభ్యసించే అవకాశం కల్పించనున్నట్లు వెల్లడించారు. ఈ అవగాహన ఒప్పందంతో రెండు సంస్థల మధ్య పరిశోధన, విస్తరణ, శిక్షణ, సామర్థ్య నిర్మాణం, సాంకేతిక పరిజ్ఞాన వినియోగంలో పరస్పర సహకారం మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. త్వరలో రైతులు, విస్తరణ అధికారులకు కూడా ఆన్‌లైన్ కోర్సులపై అవగాహన కల్పించి, వాటిని అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. రైతులు శాస్త్రీయ ఆధారాలతో కూడిన సమాచారాన్నే నమ్మాలని డా. రాజిరెడ్డి సూచించారు. సామాజిక మాధ్యమాల్లో అశాస్త్రీయ సమాచారం విస్తృతంగా ప్రచారం అవుతోందని, పంటల సాగులో నిర్ణయాలు తీసుకునే ముందు నిపుణులతో సంప్రదించాలని కోరారు. వాస్తవ కాల సమాచారం ఆధారంగా పనిచేసే డిజిటల్ సాధనాలను మాత్రమే వినియోగించాలని సూచించారు. పర్యావరణ మార్పులు, పెరుగుతున్న చీడపీడల సమస్య, విచక్షణారహితంగా పురుగుమందుల వినియోగం వంటి అంశాల నేపథ్యంలో ఆన్‌లైన్, ప్రత్యక్ష బోధనలను సమన్వయం చేస్తూ బోధన కొనసాగాల్సిన అవసరం ఉందన్నారు.

ప్రస్తుతం వ్యవసాయ రంగాన్ని ప్రభావితం చేస్తున్న చీడపీడల యాజమాన్యం, నేల సారవంతత, విత్తనాలు, వ్యాపారం, డిజిటల్ వ్యవసాయం వంటి అంశాలపై ఆన్‌లైన్ కోర్సులు అందుబాటులో ఉన్నాయని క్యాబ్ ఇంటర్నేషనల్ గ్లోబల్ బృందం నాయకురాలు డా. మాళవిక చౌదరి తెలిపారు. క్యాబ్ ఇంటర్నేషనల్ మూడు ఖండాల్లోని 48 దేశాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తోందని చెప్పారు.

కార్యక్రమంలో రిజిస్ట్రార్ డా. భగవాన్, పరిశోధన సంచాలకులు డా. లక్ష్మీనారాయణ, అంతర్జాతీయ కార్యక్రమాల సంచాలకులు డా. శ్రీనివాసన్, క్యాబ్ దక్షిణాసియా వ్యవసాయ డిజిటల్ సాధనాల సమన్వయకర్త డా. మాధురి మంజరి, ప్రణాళిక--పర్యవేక్షణ విభాగం సంచాలకులు డా. డి. అనిత కుమారి, బోర్డు సభ్యులు డా. ప్రశాంత్, సలహాదారు డా. కే. వీరాంజనేయులు, సాంకేతిక సలహాదారు డా. సునందిని, ప్రొఫెసర్లు పాల్గొన్నారు.



## రాజేంద్రనగర్‌లో 300 మంది విద్యార్థులకు టీడీ టీకాలు

రాజేంద్రనగర్, ఆగస్టు 24 ( వార్త వేదిక సూర్య ) :

జాతీయ టీకాల కార్యక్రమంలో భాగంగా ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్, రాజేంద్రనగర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో 10 నుంచి 16 ఏళ్ల బాలబాలికలకు టెటనస్--డిఫ్తీరియా టీకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ జి. చేతన్ ఆధ్వర్యంలో ఏఎన్ఎంలు అందాల్, ఇందిర, ఎస్తేర్, సబిత పాల్గొని సుమారు 300 మంది విద్యార్థులకు టీడీ టీకాలు వేశారు. టెటనస్, డిఫ్తీరియా వంటి నివారించగల వ్యాధుల నుంచి రక్షణ పొందేందుకు కౌమార దశలో టీకాలు వేయించుకోవడం ముఖ్యమని విద్యార్థులకు వివరించారు.

తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లల టీకాల వివరాలను నమోదు చేసుకుని, సిఫారసు చేసిన టీకాలను నిర్ణీత సమయంలో వేయించేలా చూడాలని సూచించారు.




## ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ నూతన ఇంజినీరింగ్ కళాశాల ప్రారంభం

**సాంకేతిక రంగానికి అనుగుణంగా విద్యార్థులు తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలిలి**

**కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి**

బాలానగర్, ఆగస్టు 24 (వార్త వేదిక సూర్య) :

బాలానగర్లోని హిందూ ఇన్స్టిట్యూట్ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీలో నూతన ఇంజినీరింగ్ కళాశాల ప్రారంభమైంది. కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్రెడ్డి కళాశాలను ప్రారంభించారు. కార్య క్రమానికి మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్, మాజీ మున్సిపల్ చైర్మన్ హనుమంతరావు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్రావు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ.. మారుతున్న సాంకేతిక రంగానికి అనుగుణంగా విద్యార్థులు తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. పరి శ్రమలకు అవసరమైన నైపుణ్యాలను అందించే దిశగా కళాశాల పనిచేయాలని ఆకాంక్షించారు. అవకాశాలను సద్వినియోగం చేసుకుని దేశ అభివృద్ధిలో యువత భాగ స్వాములు కావాలని పిలుపునిచ్చారు.

## పెరిక కుల ఆత్మగౌరవ భవనానికి బుడగం దంపతుల చేయూత

సికింద్రాబాద్, ఆగస్టు 24(వార్త వేదిక సూర్య)



పెరిక కుల ఆత్మగౌరవ భవన నిర్మాణానికి బుడగం రవికుమార్--లావణ్య దంపతులు లక్ష రూపాయల విరాళం అందించి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యానాంబైలు వాస్తవ్యులైన శ్రీ బుడగం రవికుమార్--లావణ్య దంపతులు వ్యాపార నిమిత్తం హైదరాబాద్‌లోని కుంట్లూరు పరిధిలో ప్రజయ్ గుల్‌మోహర్‌లో స్థిరపడ్డారు. పెరిక కులం పట్ల తమకున్న అభిమానాన్ని చాటుకుంటూ కోకాపేటలో నిర్మిస్తున్న పెరిక కుల ఆత్మగౌరవ భవన నిర్మాణానికి రూ. 1,00,000 విరాళాన్ని అందజేశారు. రాష్ట్ర పెరిక సంఘం ప్రధాన కార్యదర్శి దొంగరి మనోహర్, రాష్ట్ర సంఘం అసోసియేట్ అధ్యక్షులు సుంకరి ఆనంద్‌లకు ఈ విరాళానికి సంబంధించిన చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ పెరిక కుల సంఘం అధ్యక్షులు డా. బొలిశెట్టి సతీష్, రంగారెడ్డి జిల్లా పెరిక కుల సంఘం అధ్యక్షులు రామినేని వెంకటేశ్వర్లు (ఆర్.వి.) రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు దాసరి జయప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు. పెరిక కుల ఆత్మగౌరవ భవన నిర్మాణానికి సహకరించిన బుడగం రవికుమార్--లావణ్య దంపతులకు రాష్ట్ర పెరిక కుల సంఘం కార్యవర్గం, ఆత్మగౌరవ భవన కమిటీ, పెరిక విద్యార్థి వసతి గృహం, పెరిక సంక్షేమ సమితి, పెరిక పరపతి సంఘం కార్యవర్గాలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సమాజ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు దాతలు అందిస్తున్న సహకారం అభినందనీయమని వారు పేర్కొన్నారు.

## ప్రజా ప్రయోజనాల కోసం ప్రభుత్వ భూములను వినియోగించాలి

**మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్**


కూకట్ పల్లి, ఆగస్టు 24 (వార్త వేదిక సూర్య) :

కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు పరిధిలోని ప్రభుత్వ స్థలాల వేలాన్ని తక్షణమే నిలిపివేయాలని మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ అంశంపై కూకట్‌పల్లి కేపీహెచ్‌బీ రమ్య గ్రౌండ్స్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ స్థలాలను వేలం వేసే విషయంలో ప్రభుత్వం పునరాలోచన చేయాలని ఎంపీ ఈటెల రాజేందర్ సూచించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గత ప్రభుత్వాలు ప్రభుత్వ భూములను ప్రైవేట్ సంస్థలకు విక్రయించినా, లీజుకు ఇచ్చినా స్థానిక ప్రజలకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం, పేద, మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండే ధరల్లో గృహాలను నిర్మించి అందించడం వంటి ప్రజా ప్రయోజన నిబంధనలను అమలు చేసేవని గుర్తు చేశారు. అలాంటి ప్రజా ప్రయోజన నిబంధనలను పరిగణనలోకి తీసుకోకుండా ప్రభుత్వ భూములను కేవలం ప్రస్తుత ఆర్థిక అవసరాల కోసం విక్రయించడం సరైన విధానం కాదని ఆయన అన్నారు. ప్రభుత్వ భూములు ప్రజలకు తరతరాలుగా ఉపయోగపడే విధంగా ప్రణాళికాబద్ధంగా వినియోగించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. కూకట్‌పల్లి వంటి వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతాల్లో ప్రభుత్వ భూములను పార్కులు, క్రీడా



మైదానాలు, సీనియర్ సిటిజన్స్ క్లబ్‌హౌస్‌లు, ప్రజా అవసరాల కోసం కేటాయించాలని ఈటెల రాజేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎంపీ ఈటల రాజేందర్ పేర్కొన్న విధంగా కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు పరిధిలోని ప్రభుత్వ స్థలాల వేలాన్ని ప్రభుత్వం తక్షణమే నిలిపివేసి, స్థానిక ప్రజల అవసరాలు, భవిష్యత్ తరాల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, ప్రభుత్వ భూములు ప్రజల ఆస్తిగా భావించి, వాటిని ప్రజలకు ఉపయోగపడే విధంగా అభివృద్ధి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, కూకట్‌పల్లి ప్రజల దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తన నిర్ణయాన్ని పునఃపరిశీలించాలని రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో కూకట్‌పల్లి నియోజకవర్గానికి చెందిన బీజేపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, మీడియా మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# అసంపూర్తిగా ఉన్న ప్రాథమిక పాఠశాల భవనాన్ని పూర్తి చేయాలి



**మూడేళ్లుగా ఆరుబయటే విద్యార్థుల చదువులు భవనాన్ని పూర్తి చేయాలని మాజీ జెడ్పీటీసీ వెంకటేశం డిమాండ్**

గట్టుప్పల.ఆగస్టు24.వార్త వేదిక సూర్య:

గట్టుప్పల్ మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల నూతన భవన నిర్మాణన్నీ వెంటనే పూర్తి చేయాలని మాజీ జెడ్పీటీసీ వెంకటేశం ప్రభుత్వన్నీ డిమాండ్ చేశారు.సోమవారం ఎంపీడీఓ కార్యాలయం ముందు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టిన మన ఊరు–మన బడి పథకం కింద శిథిలావస్థలో ఉన్న ప్రాథమిక పాఠశాల భవనాన్ని పూర్తి చేయాలని ప్రభుత్వన్నీ కోరారు. నూతన భవన నిర్మాణానికి మూడేళ్లు విద్యార్థల చదువులు ఆరబయట చదువుతున్నారు. దీంతో విద్యార్థులకు చదువులకు ఇబ్బందులు అవుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మన ఊరు–మన బడి పథకాన్ని రద్దు చేయడంతో నిర్మాణ పనులు మధ్యలోనే ఆగిపోయాయని అన్నారు.

గత మూడు సంవత్సరాలుగా విద్యార్థులు తరగతులు ఆరుబయట, లేదా జడ్పీ ఉన్నత పాఠశాలలోని అరకొర గదుల్లోనే విద్యాభ్యాసం చేస్తూ కాలం వెళ్లదీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అసంపూర్తిగా ఉన్న నూతన పాఠశాల భవన నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయించాలని ప్రభుత్వన్నీ డిమాండ్ చేశారు. లేని యెడల గ్రామ పెద్దల సహకరం చందాల ద్వారా పూర్తి చేస్తామని అన్నారు. అనంతరం ప్రజావాణిలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఎంపీడిఓ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు బండారు చంద్రయ్య, వార్డ్ మెంబర్లు పున్న కిషోర్, చిలుకురి ఆంజయ్య,గోరిగె సత్తయ్య, నారని జగన్, పున్న ఆనంద్, కర్నాటి వెంకటేశం, జూలూరు పురుషోత్తం, తిరందాసు ఆనంద్, పగిళ్ల హనుమంతు, ఈశ్వర్ అప్ప, కర్నాటి అబ్బయ్య గుర్రం యాదయ్య,పులిపాటి వెంకటేశం,చేరిపల్లి నగేష్, నేలాంటి వెంకటేశం , గోరిగె శంకర్,మదగాని సందీప్,దోర్నాల బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

వార్త వేదిక సూర్య VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2 సంచిక : 96
మంగళవారం 25 ఆగస్టు 2026



## గుడిపల్లి సర్పంచ్ కి చెక్కులు అందజేసిన జీ జి బీ జి రామ్ జి పథకం క్రింద అందజేసిన అధికారులు

దేవరకొండ ఆగస్టు 24 (వార్త వేదిక సూర్య ):-
గుడిపల్లి మండల కేంద్రంలోని ఈరోజు గుడిపల్లి గ్రామ పంచాయతీ లో సర్పంచ్ కున్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి వీబీ జి రామ్ జి పథకంలో భాగంగా పండ్ల తోటలకు సంబందించిన సుమారు 6 లక్షల చెక్కులను ఈరోజు గ్రామపంచాయతీ ఆవరణలో రైతులకు ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా గుడిపల్లి సర్పంచ్ కున్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఈ పథకం సన్న కారు చిన్న కారు రైతులకు ఇది ఒక వరం లాంటిది ఈ పథకాన్ని గ్రామంలో ఉన్నటువంటి రైతులందరూ ఉపయోగించుకొని గ్రామ అభివృద్ధికి మరియు ఆర్థిక వ్యవస్థ కి బలం చేకూరుతుందని తెలియజేయడం జరిగింది. ప్రభుత్వం అందిస్తున్న ఈ సాయాన్ని, చెక్కులను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి. మన గ్రామాన్ని, మన పరిసరాలను పచ్చని చెట్లతో కళకళలాడేలా చేయాలి ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్ గ్రామ వార్డు సభ్యులు రైతులు పాల్గొనడం జరిగింది

# రూపరెడ్డి ఘటన పునరావృతం కాకుండా చూడాలి



### ఎన్ఐఎస్ఏ నేషనల్ ప్రెసిడెంట్ కుల భూషణ్ శర్మ.

దేవరకొండ ఆగస్టు 24 ( వార్త వేదిక సూర్య ): -
కొండమల్లేపల్లి పట్టణంలోని నాగార్జున గ్రామర్ స్కూల్ నందు విద్యాబుద్ధులు నేర్పిన విద్యార్థుల చేతుల లో దారుణ హత్యకు కళ్ళు రూపా రెడ్డి గురి కావడం చాలా బాదకరమైన సంఘటన అని కుల భూషణ్ శర్మ అన్నారు. పాఠశాల ప్రాంగణంలో సోమవారం రూప రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సంఘటనని దృష్టిలో పెట్టుకొని ప్రస్తుత సమాజంలో పిల్లలు ఎటువైపు వెళ్తున్నారో అర్థం చేసుకోవాలని నేషనల్ ఇండిపెండెన్స్ స్కూల్ అసోసియేషన్ అధ్యక్షులు కులభూషణ్ శర్మ ( హర్యానా ) ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లల కోసం కొంత సమయం కేటాయించాలని వాళ్లు ఎవరితో, ఎక్కడెక్కడ తిరుగుతున్నారు అనే అంశంపై దృష్టి సారించాలని సూచించారు. సాధ్యమైనంత వరకు పిల్లల్ని మొబైల్స్ కు దూరంగా ఉంచాలని సూచించారు. ఈ సంఘటనపై ప్రభుత్వం చొరవ తీసుకొని ఉపాధ్యాయులపై ఎవరైనా దాడి చేస్తే వారిపై కఠినమైన చర్యలు తీసుకొనే విధంగా చట్టం తీసుకురావాలని తెలియజేశారు. పిల్లల్ని పాఠశాలలో ఉపాధ్యాయులు మందలించినప్పుడు తల్లిదండ్రులు గమనించి దానికి గల వివరాలు తెలుసుకోవాలి కానీ ఉపాధ్యాయులపై దాడి చేయడం, ఘర్షణ కి దిగడం మానుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. ప్రైవేట్ పాఠశాలల్లో లక్షల మంది సిబ్బంది పనిచేస్తున్నారు వీరికి రక్షణ కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలని సూచించారు. విద్యార్థులు కూడా బాగా చదువుకొని మంచి ప్రవర్తనతో చదువు నేర్పిన గురువులకు జన్మనిచ్చిన తల్లిదండ్రులకు మంచిగా పేరు తీసుకువచ్చే విధంగా ఉండాలని ప్రెసిడెంట్ పరంజ్యోతి తెలిపారు. పాఠశాల యాజమాన్యానికి ఉపాధ్యాయులకు విద్యార్థులకు మనోధైర్యం నింపే విధంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సలహాదారు యాదగిరి శేఖర్ రావు , అభిలాష్, ప్రైవేట్ పాఠశాల యజమాన్యాలు ప్రభాకర్ రెడ్డి, నంద్యాల శ్రీనివాస్ రెడ్డి, కట్ట వెంకటరెడ్డి, మారం ఆనంద రెడ్డి, శ్రవణ్, జంగయ్య, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

# నల్లగొండ





## దేశంలోనే మొట్టమొదటి విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్

### చింతపల్లిలో ఘనంగా ఏఐఎస్ఎఫ్ 91వ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు

### విద్యార్థులకు అండ ఏఐఎస్ఎఫ్ జెండా.

### ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు కామ్రేడ్ శివ

దేవరకొండ ఆగస్టు 24 (వార్త వేదిక సూర్య ):-
అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ 91వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను చింతపల్లి లో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కామ్రేడ్ శివ హాజరై శ్వేత-అరుణ పతాకాన్ని ఆవిష్కరించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ భారతదేశంలోనే మొట్టమొదటి విద్యార్థి సంఘమని,స్వాతంత్రం రాకపూర్వమే 1936 ఆగస్టు 12న ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని, లక్నో నగరంలోని బెనారస్ యూనివర్సిటీలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య పురుడోసుకున్నదని, కాశ్మీరు నుండి కన్యాకుమారి వరకు దేశంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘం ఏదైనా ఉన్నదంటే అది ఒక్క ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘమే అని, నాటి నుంచి నేటి వరకు విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం, ప్రభుత్వ పాఠశాలలలో కళాశాలలలో మౌలిక సదుపాయాల కల్పించాలని, పెండింగ్ లో ఉన్నటువంటి స్కాలర్షిప్ ,ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని, మెస్ ,కాస్మోటిక్ చార్జీలను ధరలకు అనుగుణంగా పెంచాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలని, విద్యాశాఖ మంత్రిని వెంటనే కేటాయించాలని, గురుకుల విద్యార్థులకు సొంత భవనాలను కేటాయించాలని అనేక సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు, ఉద్యమాలు చేస్తున్న ఏకైక సంఘం ఏఐఎస్ఎఫ్ అని ఆయన అన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం అఖిల భారత విద్యార్థి సమైక్య ఇచ్చే పిలుపులకు విద్యార్థులు విజయవంతం చేయాలని, విద్యార్థులకు అండ, ఏఐఎస్ఎఫ్ జెండా ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ డివిజన్ అధ్యక్షులు సురిగివినయ్ కుమార్, డివిజన్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ షేక్ శంశోద్దీన్, ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు ఎర్ర చిన్న, ఏఐవైఎఫ్ మండల అధ్యక్షలు రామక్రిష్ణ, వెంకటేష్ మండల కమిటీ నాయకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎం జి ఎన్ ఆర్ ఇ జి యస్ 30,50,020 నిధుల చెల్లింపులపై ఎస్ఎస్సి ఏ ఏ టీ సోషల్ ఆడిట్‌లో కీలక అభ్యంతరాలు



### కలెక్టర్ ప్రజావాణిలో ఫిర్యాదు సమర్పించిన రామావత్ మోహన్ కృష్ణ

దేవరకొండ ఆగస్టు 24:( వార్త వేదిక సూర్య ):-
చందంపేట మండలంలోని వీ+చీ=జు+ూ ఎం జి య న్ ఆర్ ఇ జి యస్ కింద మొక్కల సంరక్షణ కోసం ట్యాంకర్ ద్వారా నీటిని అందించిన పనులకు సంబంధించిన చెల్లింపులపై స్పాట్ నిర్వహించిన సోషల్ ఆడిట్ లో పలు ఆర్థిక, విధి విధానపరమైన అభ్యంతరాలు నమోదయ్యాయి. ఈ అంశాలపై సమగ్ర విచారణ జరిపి, వాస్తవాలను నిర్ధారించి, బాధ్యులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరుతూ రామావత్ మోహన్ కృష్ణ సోమవారం నల్గొండ జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ ఢ డీపీసీ గారికి రిప్రజెంటేషన్ సమర్పించారు.

స్పాట్ సోషల్ ఆడిట్ లో నమోదైన వివరాల ప్రకారం, మొక్కలకు ట్యాంకర్ ద్వారా నీరు అందించిన పనులకు సంబంధించిన పేమెంట్ ను సంబంధిత గ్రామ పంచాయతీ వీ+చీ=జు+ూ బ్యాంకు అకౌంట్ కు కాకుండా "కిన్నెరా ట్రేడర్స్ " అనే వెండార అకౌంట్ కు చెల్లించినట్లు గుర్తించారు.

అయితే, సర్క్యులర్ చీశీ.168/=ఱ-ు+/ఱదీ/2014, ఝవ‌ం 05.09.2020 ప్రకారం గ్రామ పంచాయతీ ద్వారా అమలు చేసే వీ+చీ=జు+ూ పనులకు సంబంధించిన మెటీరియల్ ప్రెమెంట్స్ , అందులో ప్లాంటేషన్ కు వాటరింగ్ చేసే ఖర్చులు కూడా, సంబంధిత వీ+చీ=జు+ూ గ్రామ పంచాయతీ బ్యాంకు అకౌంట్ లోనే క్రెడిట్ చేయాల్సి ఉంటుందని రిప్రజెంటేషన్‌లో పేర్కొన్నారు.

అదే విధంగా సోషల్ ఆడిట్ తనిఖీలో ట్యాంకర్ ద్వారా నీటిని అందించినట్లు నిర్ధారించే ఫోటోగ్రాఫ్స్ , సర్వీవల్ రిజిస్టర్ , ట్యాంకర్ ట్రిప్ షీట్స్ /లాగ్ బుక్ వంటి ముఖ్యమైన సపోర్టింగ్ రికార్డ్స్ అందుబాటులో లేకపోవడం/చూపించకపోవడం వంటి అంశాలను కూడా గుర్తించినట్లు పేర్కొన్నారు. సంబంధిత ట్యాంకర్ పేమెంట్ కు గ్రామ పంచాయతీ నుంచి ఎలాంటి తీర్మానం ఇవ్వలేదని పంచాయతీ సెక్రటరీ మరియు ఫీల్డ్ అసిస్టెంట్ తెలిపినట్లు సోషల్ ఆడిట్ ఫిండింగ్స్ లో నమోదు కావడం కూడా ఈ వ్యవహారంలో కీలక అంశంగా రిప్రజెంటేషన్‌లో ప్రస్తావించారు.

అంతేకాకుండా, నెలవారీగా రికార్డ్స్ మరియు ప్రెమెంట్స్ నిర్వహించాల్సిన సందర్భంలో 11 నెలలకు సంబంధించిన ట్యాంకర్ ప్రెమెంట్స్ ను ఒకేసారి చేసినట్లు సోషల్ ఆడిట్ లో నమోదు కావడంతో, ఆ పేమెంట్ కు సంబంధించిన పూర్తి రికార్డ్స్ మరియు అథారిజషన్ ను పరిశీలించాలని కోరారు.

సర్క్యులర్ చీశీ.1073 ప్రకారం అవసరమైన మూడు దశల ఫోటోగ్రాఫ్స్ కూడా సోషల్ ఆడిట్ బృందానికి చూపించలేదని సోషల్ ఆడిట్ రెమర్క్స్ లో నమోదు చేసినట్లు రిప్రజెంటేషన్‌లో పేర్కొన్నారు.

స్పాట్ మిస్ లో అందుబాటులో ఉన్న వివరాల ప్రకారం చందంపేట జీపి కు ?13,05,493/-, చిత్రియాలా జీపీ కు ?9,05,472/-, కోరట్ల సెంటర్ జీపీ కు ?5,54,552/-, బొల్లారంపల్లి జీపీ కు ?2,84,503/-గా, మొత్తం ?30,50,020/-కు సంబంధించిన ఎంట్రీస్ కనిపిస్తున్నాయని తెలిపారు.

అయితే ఈ ?30.50 లక్షలను తుది ప్రభుత్వ నష్టంగా తాను పేర్కొనడం లేదని, స్పాట్ మిస్ లో కనిపిస్తున్న ఎంట్రీస్ ఆధారంగా మాత్రమే వెరిఫికేషన్ కోసం ప్రస్తావిస్తున్నానని మోహన్ కృష్ణ స్పష్టం చేశారు. సంబంధిత ఎం బుక్స్ బిల్స్ వౌచర్స్ యఫ్ టీ ఓ స్ బ్యాంకు స్టేట్మెంట్స్ , పేమెంట్ ట్రయిల్ , సర్వీవల్ రిజిస్టర్లు , ట్రిప్ షీట్స్ ఫోటోగ్రాఫ్స్ తదితర ఒరిజినల్ రికార్డ్స్ ను పరిశీలించి వాస్తవంగా ఇరరెగ్యులర్ ఎక్సపెన్డిచర్ లేదా రికవరబుల్ అమౌంట్ ఎంత అనేది అధికారికంగా నిర్ధారించాలని కోరారు. ఇదే అంశంపై గతంలో జరిగిన ఎంక్వయిరీ రిపోర్ట్ ను తాను ఆర్.టి.ఐ ద్వారా పొందినట్లు, అనంతరం జరిగిన స్పాట్ సోషల్ ఆడిట్ లో పలు అంశాలు నమోదైన నేపథ్యంలో గత ఎంక్వయిరీ రిపోర్ట్ ను స్పాట్ ఫిండింగ్స్ తో పాటు ఒరిజినల్ రికార్డ్స్ ఆధారంగా క్రాస్ వెరిఫై చేసి వాస్తవ పరిస్థితిని నిర్ధారించాలని కలెక్టర్‌ను కోరినట్లు తెలిపారు. ప్రభుత్వ నిధులకు నష్టం లేదా నిబంధనలకు విరుద్ధమైన పేమెంట్ జరిగినట్లు అధికారిక విచారణలో నిర్ధారణ అయితే, బాధ్యతను గుర్తించి, వర్తించే నిబంధనల ప్రకారం రికవరీ మరియు తగిన తదుపరి చర్యలు తీసుకోవడంతో పాటు స్పాట్ సోషల్ ఆడిట్ ఫిండింగ్స్ పై యాక్షన్ టేకెన్ / కంప్లెయిన్స్ రిపోర్ట్ ఇవ్వాలని రిప్రజెంటేషన్‌లో కోరారు. ప్రభుత్వ నిధులు ప్రజా ధనం కావడంతో వీ+చీ=జు+ూ లో పారదర్శకత, జవాబుదారీతనం ఉండేలా ఈ అంశంపై డిస్ట్రిక్టలెవెల్ లో సమగ్రంగా విచారణ జరిపి వాస్తవాలను ప్రజలకు తెలియజేయాలని ఆయన కోరారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నల్లగొండ బ్యూరో, ఆగస్టు 24 (వార్తా వేదిక సూర్య )



త్రిపురారం మండలంలోని పెద్దదేవులపల్లి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2010--11 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిడమనూరు మండలం తుమ్మడం గ్రామ పరిధిలోని కోట మైసమ్మ ఆలయం వద్ద ఉన్న ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. 15 ఏళ్ల తర్వాత ఒకేచోట కలుసుకున్న పూర్వ విద్యార్థులు ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకుని, యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల రోజుల్లోని మధుర జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. తమ జీవిత అనుభవాలను, పాఠశాల నాటి జ్ఞాపకాలను వేదికపై పంచుకున్నారు. రోజంతా ఆటపాటలతో ఉత్సాహంగా గడిపారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులతో తమకున్న అనుబంధాన్ని, పాఠశాల నాటి జ్ఞాపకాలను పంచుకున్నారు. ఉపాధ్యాయుల ప్రసంగాలతో కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గార్లపాటి చంద్రశేఖర్ రెడ్డి, బొలిశెట్టి బిక్షపతి, పి. సత్యనారాయణ, పోలగొని వెంకటేశ్వర్లు, కె. వసంత్ కుమార్, కె. వీర రాఘవులు, పి. దశరథ్ రామ్, లాలు నాయక్, సైదా నాయక్, పి. వెంకట రెడ్డి, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## 15వ సారి రక్తదానం చేసిన ఏరుకొండ రాము

### యువత రక్తదానం చేయడానికి ముందుకు రావాలి

### రక్తదానంతో ప్రాణాలు నిలబెట్టవచ్చు

దేవరకొండ ఆగస్టు 24 (వార్త వేదిక సూర్య ):-



నల్గొండ జిల్లా నకిరేకల్ మండలం మంగళపల్లి గ్రామానికి చెందిన ముప్పిడిరాజు గుండె సంబంధిత వ్యాధితో గత కొంతకాలంగా బాధపడుతున్నాడు. అతడికి ఓపెన్ హార్ట్ సర్జరీ అవసరం అయింది . అతడిది ఏ బి నెగటివ్ బ్లడ్ కావడంతో దొరకక కొంత ఆపరేషన్ రెండు నెలలు వాయిదా వేశారు. విషయం తెలుసుకున్న హెల్పింగ్ హాండ్స్ నిర్వాహకులు ఏరుకొండ రాము హైదరాబాదులోని హైటెక్ సిటీ లో గల మెడికవర్ హాస్పిటల్ సోమవారం రాజుకు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు ఆపరేషన్ అనంతరం రాజు త్వరగా కోలుకోవాలని భగవంతుని ప్రార్థించారు .ముఖ్యంగా యువత రక్తదానం చేయడానికి ముందుకు రావాలన్నారు .ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరు రక్తదానం చేయవచ్చు అన్నారు .రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు, పెద్దపెద్ద ఆపరేషన్లు అవసరమైనప్పుడు రక్తం దొరకక చాలామంది ఆసువులు బాసిన సందర్భాలు ఉన్నాయని ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి రక్తదానం చేస్తే ఎన్నో ప్రాణాలు నిలబెట్టవచ్చు అన్నారు. ఈ సందర్భంగా రాజు కుటుంబ సభ్యులు రాముకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## భజరంగ్ సన్మానించిన బిజెపి నాయకులు

నల్లగొండ బ్యూరో, ఆగస్టు 24 (వార్తా వేదిక సూర్య )
ఫోటోగ్రఫీ రంగంలో తన ప్రతిభ చాటుకుంటూ రాష్ట్ర జాతీయ స్థాయిలో జిల్లా పేరును నిలబెట్టిన సాక్షి సీనియర్ ఫోటో జర్నలిస్ట్ కంది భజరంగ్ ప్రసాద్ ఇటీవల ఫోటోగ్రఫీ డే సందర్భంగా నిర్వహించిన పోటీల్లోనూ ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలలో జరిగిన పోటీలలో రెండు అవార్డులు సాధించడం ఎంతో అభినందనీయమని అన్నారు. ఇప్పటికే 84 అవార్డులు సాధించి జిల్లాకే ఎంతో వన్నె తెచ్చి పెట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, మహిళా నాయకురాళ్లు పాల్గొని ఘనంగా సన్మానించారు.

# హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

### సిఐటియు జిల్లా కార్యదర్శి ఎండి సలీం


నల్లగొండ బ్యూరో, ఆగస్టు 24 (వార్తా వేదిక సూర్య )



హమాలీలకు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన హామీ ప్రకారం హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎండి సలీం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ ఆల్ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేసి కలెక్టర్ బి చంద్రశేఖర్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సలీం మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని, ఇల్లు లేని అమాలీలకు హమాలీ కాలని లు నిర్మిస్తామని మేనిఫెస్టోలో ప్రకటించిందని అన్నారు. హామీ ప్రకారం హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని. ప్రభుత్వ రంగ సంస్థల లో పనిచేస్తున్న హమాలీలను 4 వ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. 55 సంవత్సరాల నుండిన హమాలీలకు నెలకి 6000 రూపాయలు పెన్షన్ ఇవ్వాలని, ఇల్లు లేని హమాలీలందరికీ ప్రభుత్వమే భూమి కొనుగోలు చేసి 120 గజాల స్థలం ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. హమాలీలు పనిచేస్తూ ప్రమాదంలో మరణిస్తే 25 లక్షలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలని హమాలీలకు పిఎఫ్, ఈఎస్ఐ ప్రమాద బీమా, ఆరోగ్య బీమా కల్పించాలని కోరారు. పని ప్రదేశాలలో మంచినీరు, మరుగుదొడ్లు, భోజనశాల, విశ్రాంతి గదులు నిర్మించాలని ఆయన కోరారు. రాష్ట్రవ్యాప్తంగా దశలవారీగా అనేక రూపాల్లో ప్రభుత్వాలపై ఆందోళన చేస్తున్న హమాలి సంఘాలతో ప్రభుత్వం చర్చలకు పిలిచి సమస్యల పరిష్కారానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. లేనియెడల సెప్టెంబర్ లో చలో హైదరాబాద్ నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య, జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ, బీమగాని గణేష్ తెలంగాణ ఆలమాలి వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా నాయకులు గుణగంటి రామచంద్రం, చల్లమల్ల జయచంద్ర, సుంకరబోయిన వెంకన్న, రాములు, వీరయ్య, పాలకూరి సైదులు, సల్లా యాదయ్య, జెర్రిపోతుల సైదులు, జల్లెల సుధాకర్ రెడ్డి, పజ్జూరు యాదగిరి, శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు సారంపల్లి మల్లారెడ్డికి జోహార్లు

నల్లగొండ బ్యూరో, ఆగస్టు 24 (వార్తా వేదిక సూర్య )
సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు, రైతాంగ ఉద్యమ నిర్మాత, రైతు సంఘం అఖిల భారత నాయకులు కామ్రేడ్ సారంపల్లి మల్లారెడ్డి సోమవారం హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడవడం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఏ.ఐ.ఎల్.యు) జిల్లా కార్యదర్శి అనంతుల శంకరయ్య తెలిపారు. ఆయన మాట్లాడుతూ..రైతాంగ ఉద్యమాన్ని బలోపేతం చేయడంలో, పేద రైతులు, వ్యవసాయ కార్మికుల హక్కుల కోసం పోరాడటంలో కామ్రేడ్ మల్లారెడ్డి చేసిన కృషి చిరస్మరణీయం అని గుర్తు చేశారు. ఆయన మరణం రైతాంగ ఉద్యమానికి, వామపక్ష, ప్రజాతంత్ర ఉద్యమానికి తీరని లోటు అని అన్నారు. కామ్రేడ్ మల్లారెడ్డి కుటుంబ సభ్యులకు, ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ నల్లగొండ జిల్లా కమిటీ తరఫున ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానమని అన్నారు. సానుభూతి తెలిపిన వారిలో ఐలు జిల్లా ఉపాధ్యక్షులు పందెనపల్లి బ్రహ్మచారి, జిల్లా నాయకులు డి. నర్సాజి, భీమగాని



గణేష్, తండు వెంకటేశ్వర్లు, మురళీకృష్ణ, జిట్ట నగేష్, సహద్ రఫి, నరసింహ తదితరులు ఉన్నారు.

## బాధితుల సమస్యలపై క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి సత్వర చర్యలు తీసుకోవాలి

### జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

నల్లగొండ బ్యూరో, ఆగస్టు 24 (వార్తా వేదిక సూర్య )



సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన పోలీస్ గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ జిల్లాలో వివిద పోలీస్ స్టేషన్ పరిదిలో నుంచి వచ్చిన దాదాపు 32 మంది బాధితులసమస్యలను, ఫిర్యాదులను సవివరంగా విని సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బాధితులు భూ వివాదాలు, కుటుంబ సమస్యలు, ఆర్థిక లావాదేవీలు, మోసాలు, ఆస్తి సంబంధిత వివాదాలు తదితర అంశాలపై తమ ఫిర్యాదులను ఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు. ప్రతి ఫిర్యాదును పరిశీలించిన ఎస్పీ , సంబంధిత పోలీస్ అధికారులు, సిబ్బందితో మాట్లాడి సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై ఆదేశాలు జారీ చేశారు. బాధితుల ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో సమగ్రంగా విచారణ చేపట్టి, వాస్తవాలను నిర్ధారించిన అనంతరం చట్టపరమైన నిబంధనల ప్రకారం సత్వర చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం చేయకుండా, ప్రతి కేసు పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు.

ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం పోలీస్ శాఖపై నమ్మకంతో వస్తున్నందున, వారి ఫిర్యాదులను గౌరవంగా స్వీకరించి, నిష్పక్షపాతంగా విచారణ జరిపి బాధితులకు న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీ అధికారులకు సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉండి, వారి సమస్యలను పరిష్కరించడం పోలీస్ శాఖ ప్రధాన బాధ్యత అని తెలిపారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా జిల్లా ఎస్పీని కలిసి తమ సమస్యలను వివరించే అవకాశం కల్పిస్తున్నామని, ప్రతి ఫిర్యాదును ప్రాధాన్యతతో పరిశీలించి చట్ట పరిధిలో సత్వర పరిష్కారం అందించేందుకు చర్యలు తీసుకుంటామని ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు.



# నాగర్‌కర్నూల్



## ప్రత్యామ్నాయ స్థలం చూపించకుండా చాపల మార్కెట్ఎత్తేయవద్దు

### సీఐటీయూ జిల్లా కార్యదర్శి యం.డి సలీమ్

నల్లగొండ బ్యూరో, ఆగస్టు 24 (వార్తా వేదిక సూర్య )

నలగొండ పట్టణంలో చేపలు అమ్ముకొని జీవనోపాధి పొందుతున్న పేదల కు ప్రత్యామ్నాయ స్థలం చూపించకుండా చేపల మార్కెట్ ఎత్తివేయవద్దని సీఐటీయూ జిల్లా కార్యదర్శి యం.డి సలీమ్ అన్నారు.

సోమవారం సిఐటియు కార్యాలయంలో నల్గొండ పట్టణ చేపల విక్రయదారుల సంఘం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సలీం మాట్లాడుతూ.. నల్గొండ పట్టణంలో నల్గొండ పట్టణంలో కమిషనర్ బహిరంగ ప్రదేశాలలో చాపలు విక్రయించకూడదని కమిషనర్ పానగల్లు బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ దగ్గర అమ్ముకొని జీవనోపాధి పొందుతున్న కార్మికులను తొలగించాలని చెప్పడం అన్యాయమని అన్నారు. సుమారు 100 కుటుంబాలు పానగల్లు ఫ్లైఓవర్ దగ్గర చాపలు అమ్ముకుంటూ జీవనం కొనసాగిస్తున్నారని. వారికి ప్రత్యామ్నాయ స్థలం చూయించకుండా జీవనోపాధి దెబ్బతీయడం సరైనది కాదని అన్నారు. కమిషనర్ వెంటనే ప్రత్యామ్నాయ స్థలం చూపించడానికి తగిన ఏర్పాట్లు చేయాలని చేసిన తర్వాతనే వారిని అక్కడి నుండి తొలగించాలని విజ్ఞప్తి చేశారు. ప్రత్యామ్నాయ స్థలాలు చూపించకుండా తొలగిస్తే మున్సిపల్ ఆఫీస్ ముందు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య, పట్టణ కన్వీనర్ అవుట రవీందర్, చేపల విక్రయదారుల సంఘం సభ్యులు శ్రీనివాసులు, అంజయ్య, నాగరాజు, యాదగిరి, పద్మ, సైదమ్మ ,మారెమ్మ, మంగమ్మ, రేణుక తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

### ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

నల్లగొండ బ్యూరో, ఆగస్టు 24 (వార్తా వేదిక సూర్య )



నార్కెట్‌పల్లి మండలం చిప్పలపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనం, మహిళా సమాఖ్య సంఘం భవనం, ఓపెన్ జిమ్ లను ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఘనంగా ప్రారంభించారు. అనంతరం గ్రామ ప్రజలకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని, మౌలిక వసతుల కల్పనతో పాటు మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తున్నామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు, పారదర్శక పాలన అందించడమే లక్ష్యంగా అభివృద్ధి కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మండల అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బల్మూర్‌లో రూ.146.71 కోట్ల రహదారి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రులు కోమటిరెడ్డి

నాగర్ కర్నూల్ ఆగస్టు 24 ( వార్త వేదిక సూర్య ) :



నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలోని బల్మూర్‌లో రూ.146.71 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న మూడు హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ రహదారి పనులకు రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు శంకుస్థాపన చేశారు. వనపర్తి-1 ప్యాకేజీ కింద అచ్చంపేట ఫేజ్-1లో ఈ పనులను చేపట్టనున్నారు.

మూడు రహదారి పనులు ఇవీ..

రూ. రూ.32.99 కోట్లతో అమ్రాబాద్--తొల్పలపల్లి రహదారి: పదర, వాంకేశ్వరం, చిట్లముకుంట, ఉడిమిల్ల, ఇప్పలపల్లి గ్రామాల మీదుగా కిలోమీటర్ 0/000 నుంచి 34/200 వరకు రహదారిని బలోపేతం చేయనున్నారు. రూ.35.71 కోట్లతో బల్మూర్--నాగర్‌కర్నూల్ పీడబ్ల్యూడీ రహదారి: బల్మూర్, గోడల్, తుమ్మన్‌పేట గ్రామాల మీదుగా రహదారిని రెండు లేన్లుగా విస్తరించనున్నారు.

రూ.78.01 కోట్లతో అచ్చంపేట--రాకొండ ఉప్పునుంతల మీదుగా రహదారి: ఉప్పునుంతల, మొల్గర, పెద్దాపూర్, మామిళ్లపల్లి, రాకొండ గ్రామాల మీదుగా రెండు లేన్లుగా విస్తరించనున్నారు.

# నేడు భారీ వన మహోత్సవం

### కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్

### ప్రతి గ్రామ పంచాయతీలో ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో మొక్కలు నాటాలి



నాగర్ కర్నూల్ ఆగస్టు 24 ( వార్త వేదిక సూర్య ) :

నాగర్ కర్నూల్ జిల్లాలో పర్యావరణ పరిరక్షణ పచ్చదనంతో నింపే లక్ష్యంతో ఆగస్టు 25న జిల్లావ్యాప్తంగా భారీ స్థాయిలో వన మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ అధికారులను ఆదేశించారు. ప్రతి గ్రామ పంచాయతీలో ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజల భాగస్వామ్యంతో పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని సూచించారు. వన మహోత్సవం కార్యక్రమం నిర్వహణపై సోమవారం వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణతో పాటు భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు విస్తృతంగా మొక్కలు నాటాల్సిన అవసరం ఉందన్నారు. ఆగస్టు 25న నిర్వహించే వన మహోత్సవాన్ని ఒకరోజు కార్యక్రమంగా కాకుండా నిరంతర ప్రక్రియగా కొనసాగించాలని సూచించారు. జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీలో ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో మొక్కలు నాటే కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామాల్లో అందుబాటులో ఉన్న ప్రభుత్వ స్థలాలు, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల పరిసరాలు, రహదారుల వెంట, ఇతర అనువైన ప్రదేశాలను గుర్తించి మొక్కలు నాటాలని సూచించారు.

మొక్కలు నాటడంతోనే కార్యక్రమం పూర్తయినట్లు భావించకుండా, వాటి సంరక్షణకు కూడా ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని అధికారులకు సూచించారు. నాటిన మొక్కలు ఎండిపోకుండా నీటి వసతి, రక్షణ, సంరక్షణ చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.

గ్రామస్థాయిలోనే కాకుండా మండల, నియోజకవర్గ స్థాయిల్లోనూ పెద్ద ఎత్తున వన మహోత్సవ కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. ఆయా ప్రాంతాల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులను కార్యక్రమాలకు ఆహ్వానించి వారి భాగస్వామ్యంతో కార్యక్రమాలను విజయవంతం చేయాలని సూచించారు.

ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు, యువత, స్వచ్ఛంద సంస్థలు, స్థానిక ప్రజలను భాగస్వాములను చేయడం ద్వారా వన మహోత్సవంపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాలని, వ్యవసాయం, విద్య, వైద్యం, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి తదితర అన్ని ప్రభుత్వ శాఖలు తమ పరిధిలో క్షేత్రస్థాయిలో మొక్కలు నాటే కార్యక్రమాలను నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.

ప్రతి శాఖకు నిర్దేశించిన ప్రాంతాల్లో మొక్కలు నాటేలా కార్యాచరణ రూపొందించుకోవాలని, సంబంధిత అధికారులు కార్యక్రమాలను దగ్గరుండి పర్యవేక్షించాలని సూచించారు. శాఖల మధ్య సమన్వయం లేకపోవడం వల్ల కార్యక్రమాల అమలులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని అన్నారు.

పెరుగుతున్న కాలుష్యం, వాతావరణ మార్పుల నేపథ్యంలో పచ్చదనం పెంపొందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ తెలిపారు. మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడటంతో పాటు భవిష్యత్ తరాలకు మెరుగైన జీవన వాతావరణాన్ని అందించవచ్చని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించే బాధ్యతను కూడా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం చేపడుతున్న హరిత కార్యక్రమాలకు ప్రజల నుంచి పూర్తి సహకారం అందించాలని కోరారు.

గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిల్లో ప్రతి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే వన మహోత్సవ కార్యక్రమాలకు సంబంధించిన పూర్తి వివరాలను జిల్లా స్థాయికి అందించాలని కలెక్టర్ ఆదేశించారు. మొక్కలు నాటిన కార్యక్రమాలకు సంబంధించిన ఫొటోలు, ఇతర వివరాలను సంబంధిత అధికారులు సేకరించి జిల్లా స్థాయికి పంపాలని సూచించారు.

కార్యక్రమాల నిర్వహణలో ఎలాంటి సమన్వయ లోపాలు లేకుండా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి అధికారి తనకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించి వన మహోత్సవాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు.

వన మహోత్సవంలో భాగంగా నాటిన మొక్కలు భవిష్యత్‌లో వృక్షాలుగా ఎదిగేలా వాటి సంరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. మొక్కలు నాటిన ప్రాంతాలపై సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని, అవసరమైన నీటి వసతి, రక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు.

ఆగస్టు 25న జిల్లావ్యాప్తంగా నిర్వహించనున్న వన మహోత్సవాన్ని సమష్టి కృషితో విజయవంతం చేసి జిల్లాను మరింత పచ్చగా, ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చెన్నయ్య, ఆర్డీఓ బన్సీలాల్, తహసీల్దార్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# యాదవ సంఘ భవనాన్ని సమాజ అభివృద్ధికి వేదికగా వినియోగించాలి



యాదవ సంఘ భవనాన్ని సమాజ అభివృద్ధికి వేదికగా వినియోగించాలి..

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం..

మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 24 (వార్తావేదిక సూర్య):

యాదవ సంఘ భవనాన్ని కేవలం భవనంగా కాకుండా యాదవ సమాజ ఐక్యతకు, సామాజిక కార్యక్రమాలకు వేదికగా వినియోగించుకోవాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సూచించారు.

మహబూబ్‌నగర్ నియోజకవర్గంలోని పోతన్‌పల్లి గ్రామంలో ముడా నిధులతో నిర్మించిన యాదవ సంఘ భవనాన్ని ఎమ్మెల్యే సోమవారం ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అంతకుముందు గ్రామంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించి, లబ్ధిదారులకు గృహప్రవేశ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అసంపూర్తిగా ఉన్న యాదవ సంఘ భవనాన్ని పూర్తి చేసేందుకు యాదవ సోదరులు, గ్రామ పెద్దలు కోరిన వెంటనే ముడా ద్వారా రూ.15 లక్షల నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. గ్రామంలో సుమారు 300 యాదవ కుటుంబాలు నివసిస్తున్నందున వారి అవసరాల కోసం సంఘ భవనం అవసరమని భావించి ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్‌ను కోరగా నిధులు మంజూరు చేయించారని పేర్కొన్నారు.

భవనాన్ని యాదవ సమాజం ఐక్యతకు ప్రతీకగా నిలిపి, అన్ని సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలను కలిసిమెలిసి నిర్వహించుకోవాలని కోరారు. భవిష్యత్‌లో సంఘానికి అవసరమైన మరిన్ని అభివృద్ధి పనులను పూర్తి చేసేందుకు తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.



యాదవ సమాజ అభివృద్ధితో పాటు కొత్త తరానికి నాణ్యమైన విద్య అందించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎమ్మెల్యే సూచించారు. పిల్లల విద్యాభ్యాసానికి ప్రాధాన్యతనిస్తూ వారికి మెరుగైన భవిష్యత్ అవకాశాలు కల్పించాలని కోరారు.

కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం పర్సన్ ఇంచార్జి గోనెల శ్రీనివాసులు, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిరాజ్ ఖాద్రీ, యాదవ సంఘం నాయకులు వెంకట నర్సయ్య, పోతన్‌పల్లి గ్రామ సర్పంచ్ మాధవ రెడ్డి, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు రాజు గౌడ్, నాయకులు రవీందర్ రెడ్డి, సాయిలు యాదవ్, సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, రామచంద్రయ్య, శేఖర్ రెడ్డి, నర్సింహులు, మల్లు అనిల్ రెడ్డి, ప్రతాప్ గౌడ్, మోహన్ రెడ్డి, గోవింద్ యాదవ్, రవీందర్, ఎంపీడీఓ కరుణ శ్రీ తదితరులు పాల్గొన్నారు.

# 162 మందికి ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్స్



మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 24 (వార్తావేదిక సూర్య):

ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో 162 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్స్ పత్రాలను పంపిణీ చేశారు.

పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు ఒక్కో ఇందిరమ్మ ఇంటికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు. మహబూబ్‌నగర్ పట్టణంలో ఇప్పటికే సుమారు 1,400 ఇళ్ల మంజూరు ప్రక్రియ పూర్తయిందని, త్వరలో మరో 700 ఇళ్లను మంజూరు చేయనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో మేయర్ గుమ్మాల మమత శ్రీనివాస్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు, కార్పొరేటర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరూ ప్రజావాణిని వినియోగించుకోవాలి

మహబూబ్ నగర్ బ్యూరో, ఆగస్టు 24 (వార్తావేదిక సూర్య):

నవాబుపేట మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివిధ శాఖలకు చెందిన మండల స్థాయి అధికారులు హాజరై ప్రజల నుంచి వినతులు, అర్జీలను స్వీకరించారు.

ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ శాఖకు సంబంధించిన మొత్తం 3 అర్జీలు వచ్చాయని ఎంపీడీవో జయరాం నాయక్,అధికారులు తెలిపారు. ప్రజల సమస్యలను పరిశీలించి, నిబంధనల మేరకు సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అధికారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జయరాం నాయక్ మాట్లాడుతూ ప్రజావాణిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు ఎమ్మార్వో సురేష్, ఎంఈఓ నాగ్య నాయక్, ఎంపీ ఓ బద్రునాయక్, ఎంఏఓ కృష్ణ కిషోర్, వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

## మెగా ప్లాంటేషన్‌ను ఘనవిజయం చేయాలి..

### అధికారులు సమన్వయంతో పనిచేయాలి..

### ఎంపీడీఓ జయరాం నాయక్..

మహబూబ్ నగర్ బ్యూరో, ఆగస్టు 24 (వార్తావేదిక సూర్య):



గ్రామాల్లో పచ్చదనాన్ని పెంపొందించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, రేపు నిర్వహించనున్న మెగా ప్లాంటేషన్ కార్యక్రమాన్ని లక్ష్యం మేరకు విజయవంతం చేయాలని నవాబుపేట ఎంపీడీఓ జయరాం నాయక్ సూచించారు.

మండల పరిధిలోని పీఎస్‌లు, టీఏలు, ఎఫ్ఏలతో ఎంపీడీఓ సోమవారం వారపు సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని గ్రామాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు, మొక్కలు నాటే లక్ష్యాలపై సమీక్షించారు.

ప్రతి గ్రామ పంచాయతీలో నిర్దేశించిన లక్ష్యం మేరకు మొక్కలు నాటాలని, నాటిన మొక్కల సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. సర్పంచులు, స్థానిక ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు.

రేపటి మెగా ప్లాంటేషన్ కార్యక్రమంలో గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామస్థాయి అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా చర్యలు చేపట్టాలని సూచించారు. మొక్కలు నాటడంతోనే కార్యక్రమం పూర్తికాదని, వాటి సంరక్షణకు బాధ్యత తీసుకోవాలని ఎంపీడీఓ పేర్కొన్నారు.

గ్రామస్థాయి అధికారులందరినీ కార్యక్రమంలో భాగస్వాములను చేసి, ప్రతి గ్రామంలో విస్తృతంగా మొక్కలు నాటేలా ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు. పచ్చదనం పెంపొందించడం ద్వారా గ్రామాలను పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని ఎంపీడీఓ జయరాం నాయక్ సూచించారు.

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 97
మంగళవారం
25 ఆగష్టు 2026

# సాగర్ ఎడమ కాలువకు నీటిని విడుదల చేయాలి

## కరువు పరిస్థితుల్లో తాగునీటి కోసం తక్షణ చర్యలు చేపట్టాలి

## విలేకరుల సమావేశంలో కేంద్రం, కర్ణాటక, ఏపీ ప్రభుత్వాలపై ఒత్తిడి తేవాలి

## జూలకంటి రంగారెడ్డి



నల్లగొండ బ్యూరో, ఆగస్టు 24 (వార్తా వేదిక సూర్య )

ఎల్‌నినో ప్రభావంతో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కరువు పరిస్థితులు తీవ్రంగా మారాయని, చెరువులు, కుంటలు ఎండిపోవడంతో పాటు బోర్లు కూడా వట్టిపోతున్నాయని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. ప్రజలు, పశువులకు తాగునీటి ఇబ్బందులు తలెత్తుతున్న నేపథ్యంలో నాగార్జునసాగర్ నుంచి సాగర్ ఎడమ కాలువకు నీటిని విడుదల చేసి దాని పరిధిలోని రిజర్వాయర్లు, చెరువులు, కుంటలను నింపాలని డిమాండ్ చేశారు. సోమవారం నల్లగొండలోని సీపీఐ(ఎం) దొడ్డి కొమరయ్య భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలోని అనేక ప్రాంతాల్లో తీవ్రమైన ఎండల కారణంగా నీటి వనరులు ఎండిపోయాయని తెలిపారు. రైతులు వర్షాలపై ఆశతో బోర్ల ఆధారంగా వరి, మెట్ట పంటలు సాగు చేశారని, ప్రస్తుతం నీటి కొరతతో పంటల పరిస్థితి ఆందోళనకరంగా మారుతోందన్నారు. నాగార్జునసాగర్‌లో ప్రస్తుతం 534 అడుగుల వరకు నీరు ఉందని, 34,438 క్యూసెక్కుల వరద నీరు వస్తోందని జూలకంటి తెలిపారు. ఎగువన ఆల్మట్టి, నారాయణపూర్, జూరాల ప్రాజెక్టులు నిండిన పరిస్థితుల్లో కృష్ణా జలాలను దిగువకు విడుదల చేయించేందుకు ప్రభుత్వం చొరవ చూపాలన్నారు.

కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలతో చర్చించి నీటిని దిగువకు విడుదల చేసేలా ఒత్తిడి తేవాలని, అవసరమైతే కేంద్ర ప్రభుత్వం, కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ)పై కూడా ఒత్తిడి తీసుకురావాలని కోరారు. ప్రాజెక్టులు పూర్తిగా నిండిన తర్వాతే దిగువకు నీటిని విడుదల చేస్తామనే విధానం కాకుండా, వచ్చిన నీటిని దామాషా పద్ధతిలో వినియోగించుకునేలా నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కృష్ణా నదిపై ఎగువ ప్రాంతాల్లోని ప్రాజెక్టుల నుంచి నీటి వినియోగం జరుగుతున్న నేపథ్యంలో తెలంగాణ దిగువ ప్రాంతాల అవసరాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. కరువు తీవ్రతను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి అన్ని రాజకీయ పక్షాలను కలుపుకొని నీటి కోసం కేంద్రం, పొరుగు రాష్ట్రాలపై ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు.

### ఎస్ఎల్‌బీసీకి కూడా నీరు విడుదల చేయాలి

నాగార్జునసాగర్ ఎడమ కాలువతో పాటు ఎస్ఎల్‌బీసీకి కూడా నీటిని విడుదల చేయాలని జూలకంటి రంగారెడ్డి కోరారు. నల్లగొండ, దేవరకొండ, మునుగోడు, నకిరేకల్ తదితర ప్రాంతాల్లో తాగునీటి సమస్యను కొంతవరకు పరిష్కరించడంతో పాటు, మార్గమధ్యంలోని చెరువులను నింపేందుకు అవకాశం ఉంటుందన్నారు. చెరువులు నిండితే భూగర్భజలాలు పెరిగి బోర్ల ద్వారా నీటి లభ్యత మెరుగుపడుతుందని తెలిపారు. ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఎక్కడికి వెళ్లినా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని రైతులు కోరుతున్నారని చెప్పారు. ప్రజలు, రైతాంగం, పశువుల తాగునీటి సమస్యను పరిష్కరించడం ప్రభుత్వ ప్రథమ కర్తవ్యంగా భావించి తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

ప్రభుత్వం స్పందించకపోతే రైతాంగాన్ని సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టాల్సి వస్తుందని జూలకంటి రంగారెడ్డి హెచ్చరించారు. సాగర్ ఎడమ కాలువ, ఎస్ఎల్‌బీసీకి తక్షణమే నీటిని విడుదల చేయించేందుకు ప్రభుత్వం అవసరమైన చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

### రైతాంగాన్ని కరువు సంక్షోభం నుంచి కాపాడాలి

### ప్రత్యామ్నాయ ప్రణాళికలు రూపొందించకుండా ప్రభుత్వం కాలయాపన

### కృష్ణా జలాల కోసం కేంద్రం, కర్ణాటక ప్రభుత్వాలపై ఒత్తిడి తేవాలి

### సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి

వర్షాభావ పరిస్థితులతో రైతాంగం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయిందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి అన్నారు. వర్షాలు కురుస్తాయని ఆశించి రైతులు సాగు చేసిన పత్తి, మిర్చి తదితర పంటలు నీటి కొరతతో ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో రైతాంగాన్ని ఆదుకునేందుకు ప్రభుత్వం ప్రత్యామ్నాయ ప్రణాళికలు రూపొందించకుండా కాలయాపన చేయడం విచారకరమన్నారు. కరువు పరిస్థితులపై ప్రభుత్వం తక్షణమే స్పందించి నీటి లభ్యతను పెంచేందుకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. శ్రీశైలం నీటిని పక్క రాష్ట్రాలు వినియోగించుకుంటున్న సమయంలో తెలంగాణకు రావాల్సిన నీటిని ఎందుకు వినియోగించుకోలేకపోతున్నారని ప్రశ్నించారు. కృష్ణా జలాల విషయంలో రాష్ట్ర ప్రయోజనాలను కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం, కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ)పై ఒత్తిడి తీసుకువచ్చి తెలంగాణకు న్యాయంగా రావాల్సిన నీటి వాటాను సాధించాలని కోరారు.

### అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలి

నీటి సమస్యపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసి సమగ్రంగా చర్చించాలని వీరారెడ్డి డిమాండ్ చేశారు. కర్ణాటకలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే ఉన్నందున ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెంటనే ఆ రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి తెలంగాణకు నీటిని విడుదల చేయించేలా చర్యలు చేపట్టాలన్నారు.

### ఎస్ఎల్‌బీసీతో చెరువులు నింపాలి

ఎస్ఎల్‌బీసీ ద్వారా కనీసం 50 చెరువులనైనా నింపి తాగునీటి ఎద్దడిని కొంతవరకు నివారించవచ్చని తెలిపారు. భూగర్భ జలాలు దారుణంగా పడిపోతున్న నేపథ్యంలో అధికారులు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని కోరారు. చెరువులను నింపడం ద్వారా భూగర్భ జలాలు పెరిగి ప్రజలకు, పశువులకు తాగునీటితో పాటు రైతులకు సాగునీటి ఇబ్బందులు కొంతవరకు తగ్గే అవకాశం ఉంటుందన్నారు.

### రైతులను బెదిరించడం సరికాదు

నీటి సమస్యకు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించకుండా రైతుల ప్రైవేట్ బోర్లు, బావులను స్వాధీనం చేసుకుంటామని అధికారులు నోటీసులు ఇవ్వడం, వారిని బెదిరించడం సరికాదని తుమ్మల వీరారెడ్డి అన్నారు. ముందుగా ప్రభుత్వం ఎగువ ప్రాంతాల నుంచి నీటిని తీసుకురావడానికి అన్ని ప్రయత్నాలు చేయాలని, అనివార్య పరిస్థితులు ఏర్పడితే రైతులతో చర్చించి వారి సహకారం తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం ఇప్పటికైనా నిద్రమత్తు వీడి కరువు పరిస్థితులను ఎదుర్కొనేందుకు సమగ్ర కార్యాచరణ రూపొందించాలని, రైతాంగాన్ని పంట నష్టాల నుంచి, ప్రజలను తాగునీటి ఇబ్బందుల నుంచి కాపాడేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని సీపీఐ(ఎం) తరఫున డిమాండ్ చేస్తున్నట్లు వీరారెడ్డి తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, కార్యదర్శివర్గ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి నారీ ఐలయ్య, బండా శ్రీశైలం, పాలడుగు నాగార్జున, ప్రభావతి, సయ్యద్ హాషం, వీరేపల్లి వెంకటేశ్వర్లు, చినపాక లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.






# కేబుల్ ఛానళ్ల సమస్యలు పరిష్కరించాలి

## ఐపీ టీవీలకు అక్రెడిటేషన్లు ఇవ్వాలి..

## మీడియా అకాడమీ చైర్మన్‌కు టీడబ్ల్యూజేఎఫ్ విజ్ఞప్తి..

మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 24 (వార్తావేదిక సూర్య):

రాష్ట్రవ్యాప్తంగా కేబుల్ టీవీ న్యూస్ ఛానళ్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి, అర్హత ఉన్న ఛానళ్లకు అక్రెడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది.

టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ఆధ్వర్యంలో కేబుల్ ఛానళ్ల నిర్వాహకులు, ఫెడరేషన్ నాయకులు సోమవారం తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డిని కలిసి సమస్యలపై చర్చించి వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అనుమతులతో ఎన్నో ఏళ్లుగా కేబుల్ నెట్‌వర్క్ ద్వారా నడుస్తున్న న్యూస్ ఛానళ్లకు అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వకపోవడంతో వాటిలో పనిచేస్తున్న జర్నలిస్టులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. సీనియర్ జర్నలిస్టులు సొంత పెట్టుబడులతో కేబుల్ ఛానళ్లను నిర్వహిస్తున్నారని, ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆర్థిక సహాయం లేకపోయినా జర్నలిజం పట్ల ఉన్న నిబద్ధతతో ఛానళ్లను కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు.

కొత్త టెక్నాలజీకి అనుగుణంగా రాష్ట్రంలోని అనేక కేబుల్ నెట్‌వర్క్ సంస్థలు ఇంటర్నెట్ ప్రోటోకాల్ (ఐపీ) నెట్‌వర్క్ ద్వారా న్యూస్ ఛానళ్లను నిర్వహిస్తున్నాయని తెలిపారు. సీనియారిటీ ఉన్న కేబుల్ ఛానళ్లతో పాటు అన్ని అర్హతలు కలిగిన కొత్త ఛానళ్లకు, ఐపీ ఆధారిత న్యూస్ ఛానళ్లకు కూడా అక్రెడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని కోరారు. కేబుల్ ఛానళ్ల సంఖ్య, జర్నలిస్టుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో అక్రెడిటేషన్ కార్డుల సంఖ్యను తగ్గించకుండా గతంలో మాదిరిగానే జిల్లాకు 4, రాష్ట్ర స్థాయిలో 12 కార్డులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే అన్ని అర్హతలతో అక్రెడిటేషన్ కోసం దరఖాస్తు చేసుకున్న కేబుల్ ఛానళ్లకు వెంటనే కార్డులు మంజూరు చేయాలని, ఐపీ నెట్‌వర్క్‌లో నడుస్తున్న న్యూస్ ఛానళ్లను కూడా గుర్తించి అక్రెడిటేషన్ కల్పించాలని కోరారు. అనంతరం మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డికి నాయకులు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఫెడరేషన్ జాతీయ కౌన్సిల్ సభ్యుడు కుంచం శ్రీనివాస్, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ వి. రవికుమార్, కో-కన్వీనర్ ఎస్. రవికుమార్, జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షుడు గిరిబాబు, వెంకట్, కుమారస్వామి, అమరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్‌నినో పేరుతో రైతుల నోట్లో మట్టి కొడుతున్నారు: నిరంజన్‌రెడ్డి

## పాలమూరు--రంగారెడ్డి, కేఎల్ఐ, జూరాల పంపులను నిరంతరాయంగా నడపాలి

## శ్రీశైలంలో నీళ్లున్నా పాలమూరు రైతులకు సాగునీరు అందించకపోవడం ప్రభుత్వ వైఫల్యం

## ఆంధ్రప్రదేశ్ నీటి తరలింపును అడ్డుకోవాలి

## మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి



హైదరాబాద్ ఆగస్టు 24 : ( వార్తా వేదిక సూర్య )

ఎల్‌నినో ప్రభావం పేరుతో రైతులను భయపెట్టి పంటలు వేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఆరోపించారు. పాలమూరు ప్రాంత రైతులకు సాగునీరు అందించేందుకు పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, కేఎల్ఐ, జూరాల పంపులను నిరంతరాయంగా నడపాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తన వైఖరిపై స్పష్టత ఇవ్వకపోతే రైతుల తరఫున ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతామని హెచ్చరించారు.



తెలంగాణ భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ.. వరదలు లేకపోయినా ఆల్మట్టి, నారాయణపూర్ ప్రాజెక్టుల నుంచి రోజుకు సుమారు 5 వేల క్యూసెక్కుల పునరుత్పత్తి నీరు జూరాలకు వస్తుందని తెలిపారు. నీళ్లు లేవంటూ రైతులను ప్రభుత్వం భయపెట్టడంతో సగం మంది రైతులు పంటలు సాగు చేయలేదని అన్నారు. పంటలు వేయొద్దు, పంటలు కొనొద్దు, బోనస్ ఇవ్వొద్దు అన్నట్లుగా ఎల్‌నినో పేరుతో ప్రభుత్వం వ్యవహరిస్తోందని విమర్శించారు.

కృష్ణా నదిపై తెలంగాణలోని తొలి ప్రాజెక్టు జూరాల అని, దాని సామర్థ్యం కేవలం 6 టీఎంసీలేనని తెలిపారు. శ్రీశైలం రిజర్వాయర్‌లో నీటిమట్టం 854 అడుగులకు చేరిన వెంటనే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పోతిరెడ్డిపాడు ద్వారా నీటిని తరలిస్తోందని ఆరోపించారు. గతంలో 11 వేల క్యూసెక్కుల సామర్థ్యం ఉన్న పోతిరెడ్డిపాడును అదనంగా మరో 44 వేల క్యూసెక్కుల నీటిని తరలించేలా అభివృద్ధి చేశారని పేర్కొన్నారు. అదే సమయంలో 235 టీఎంసీల సామర్థ్యంతో రిజర్వాయర్లు నిర్మించారని, వాటికి అవసరమైన అనుమతులు, నీటి కేటాయింపులు లేకున్నా పనులు చేపట్టారని ఆరోపించారు.

శ్రీశైలం రిజర్వాయర్‌పై ఆధారపడిన ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టును మూడు దశాబ్దాల పాటు పెండింగ్‌లో పెట్టారని నిరంజన్‌రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ. 2,800 కోట్లు ఖర్చు చేసి కేఎల్ఐ పనులను పూర్తి చేసిందని తెలిపారు. 200కు పైగా రోజులు కేఎల్ఐని నడిపి 40 టీఎంసీల నీటిని వినియోగించుకునే అవకాశం ఉన్నప్పటికీ ప్రస్తుతం ఆ పరిస్థితి లేకుండా పోయిందని అన్నారు.

పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని శ్రీశైలం రిజర్వాయర్ నుంచి సాగునీరు ఎత్తిపోసుకునేలా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర నిధులతో నిర్మించారని తెలిపారు. ఈ ప్రాజెక్టును అడ్డుకునేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, తెలంగాణలోని కొందరు వ్యక్తులు అనేక కేసులు వేసినా అన్ని అడ్డంకులను అధిగమించి అనుమతులు సాధించి ప్రాజెక్టును నిర్మించామని చెప్పారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ. 600--700 కోట్లు ఖర్చు చేసి ఉంటే పాలమూరు--రంగారెడ్డి పరిధిలోని రిజర్వాయర్లను నింపుకునే పరిస్థితి ఉండేదని నిరంజన్‌రెడ్డి అన్నారు. అలా చేసి ఉంటే ఎల్‌నినో ప్రభావం ఉన్నప్పటికీ పాలమూరు రైతాంగానికి సాగునీరు అందించడంతో పాటు భూగర్భజలాలు కూడా పెరిగేవని పేర్కొన్నారు. ఇతర కార్యక్రమాలకు ఖర్చు చేస్తున్న నిధులను సాగునీటి ప్రాజెక్టులకు కేటాయించి ఉంటే రైతులకు ప్రయోజనం కలిగేదని అన్నారు.

శ్రీశైలం రిజర్వాయర్‌లో 100 టీఎంసీల నీరు ఉన్న సమయంలోనూ పాలమూరు రైతాంగానికి రెండు పంటలకు సాగునీరు అందించామని నిరంజన్‌రెడ్డి తెలిపారు. ప్రస్తుతం శ్రీశైలంలో 170 టీఎంసీల నీరు ఉన్నప్పటికీ కేఎల్ఐ కాలువ చివరి వరకు సాగునీరు వెళ్లకపోవడం జిల్లా మంత్రుల అసమర్థతకు నిదర్శనమని విమర్శించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రోజుకు సగటున 12 టీఎంసీల నీటిని తరలిస్తోందని నిరంజన్‌రెడ్డి ఆరోపించారు. తెలంగాణకు నీళ్లు రాకుండా చూడాలనే ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో పనిచేసిన అధికారిని తెలంగాణ ప్రభుత్వం సలహాదారుగా నియమించిందని విమర్శించారు. ఎన్నిసార్లు ఈ విషయాన్ని ఎత్తిచూపినా ప్రభుత్వానికి స్పందన లేదని, ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని ఆరోపించారు.

జలయజ్ఞం సమయంలో వెలుగోడు ప్రాజెక్టుకు 840 అడుగుల వద్ద సొరంగాలు నిర్మించారని తెలిపారు. 53 టీఎంసీల సామర్థ్యంతో నల్లమలసాగర్ రిజర్వాయర్‌ను నిర్మించారని చెప్పారు. శ్రీశైలం నీటిమట్టం 854 అడుగుల దిగువకు చేరినప్పటికీ 840 అడుగుల వద్ద షట్టర్లు ఎత్తి నీటిని తరలించే విధంగా పనులు చేపట్టారని ఆరోపించారు.


వెలుగోడు ద్వారా నీటిని తరలించేందుకు పెద్ద సామర్థ్యంతో సొరంగాల నిర్మాణాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పూర్తి చేసిందని, అవసరమైన అటవీ, కేంద్ర జలవనరుల శాఖ అనుమతుల విషయంలోనూ ప్రశ్నలు ఉన్నాయని నిరంజన్‌రెడ్డి అన్నారు. ఈ నీటి తరలింపును అడ్డుకోకుండా శ్రీశైలం డ్యామ్ వద్ద ధర్నా చేస్తామని చెప్పడం వల్ల ప్రయోజనం లేదని, చేతనైతే ఆంధ్రప్రదేశ్ నీటి తరలింపుపై కృష్ణా నదీ యాజమాన్య బోర్డు వద్ద పోరాడాలని సూచించారు.

తెలంగాణలో రిజర్వాయర్లు, ఎత్తిపోతల పథకాల పనులను ప్రభుత్వం ఎందుకు పూర్తి చేయడం లేదని నిరంజన్‌రెడ్డి ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీలో ఎవరు ఉంటారు, ఎవరు వెళ్లిపోతారన్నది ప్రజలకు, రైతులకు సంబంధం లేదని అన్నారు. రాష్ట్రంలో పూర్తి స్థాయిలో మంత్రులు లేకపోవడం, కొన్ని శాఖలకు బాధ్యతలు లేకపోవడం చూస్తుంటే ప్రభుత్వం నడుపుతున్నారా? సర్కస్ నడుపుతున్నారా? అని విమర్శించారు.

సాగర్ నిండినా సాగునీరు ఇవ్వబోమని మంత్రి చెప్పడం ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమని అన్నారు. సాగునీరు అందించడం చేతకాకపోతే ఆ విషయాన్ని ప్రజలకు స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ నీటి తరలింపును అడ్డుకోకపోతే ప్రస్తుత ప్రభుత్వం అత్యంత దుర్మార్గమైన ప్రభుత్వంగా చరిత్రలో నిలిచిపోతుందని నిరంజన్‌రెడ్డి హెచ్చరించారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు జైపాల్ యాదవ్, బీరం హర్షవర్ధన్‌రెడ్డి, గాదరి కిషోర్‌కుమార్, బీఆర్ఎస్ నేత అభిలాష్ రంగినేని పాల్గొన్నారు.

# జోగినపల్లి శ్రీనివాసరావు దశదిన కార్యక్రమానికి హాజరైన కేసీఆర్

హైదరాబాద్ ఆగస్టు 24: ( వార్త వేదిక సూర్య )



బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తన బావమరిది జోగినపల్లి శ్రీనివాసరావు దశదిన కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించారు. సోమవారం కొంపెల్లికి చేరుకున్న కేసీఆర్.. జోగినపల్లి శ్రీనివాసరావు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు.

జోగినపల్లి శ్రీనివాసరావు దశదిన కార్యక్రమానికి కుటుంబ సభ్యులు, బంధువులు, సన్నిహితులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కేసీఆర్ కుటుంబ సభ్యులను పరామర్శించి శ్రీనివాసరావు మృతికి సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, ఈ విషాద సమయంలో వారికి మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు.

కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధువులు, సన్నిహితులు పాల్గొని జోగినపల్లి శ్రీనివాసరావు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు.

# నేత్రదానం చేయండి - మరొకరికి చూపునివ్వండి:

## జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా రామారావు పిలుపు

## జాతీయ అంధత్వ మరియు దృష్టి లోపాల నివారణ కార్యక్రమం

ఖమ్మం, ఆగస్టు 24: ( వార్త వేదిక సూర్య )

నేత్రదానం చేసి మరొకరి కుటుంబానికి లో వెలుగులు నింపవచ్చని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి రామారావు అన్నారు.నేటి నుండి నుండి సెప్టెంబర్ 8 వరకు నేత్రదాన పక్షోత్సవాలు నేపథ్యంలో నేత్రదానంపై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. నేత్రదానం శ్రేష్ఠదానం మరణం తర్వాత కూడా ఇతరుల జీవితాల్లో వెలుగుగా బతికే గొప్ప అవకాశం నేత్రదానం ద్వారా సాధ్యమవుతుందని.,జాతీయ అంధత్వ మరియు దృష్టి లోపాల నివారణ కార్యక్రమంలో భాగంగా నేటి నుండి సెప్టెంబర్ 8 వరకు జిల్లా వ్యాప్తంగా నేత్రదాన పక్షోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నేత్రదానానికి సంబంధించి ముఖ్య గమనికలు ప్రజలు గుర్తించాలని వ్యక్తి మరణించిన 6 నుండి 8 గంటలలోపు నేత్రదానం చేయాలని. ఒకరి ద్వారా ఇద్దరికి చూపు లభిస్తుందని అన్నారు.

# చౌటుప్పల్ హైవే బ్రిడ్జి పనులు వేగవంతం చేయాలి

**- టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సుర్వి యాదయ్య గౌడ్**




**చౌటుప్పల్: ఆగస్టు 24 వార్తా వేదిక సూర్య** చౌటుప్పల్ పట్టణ పరిధిలో కొనసాగుతున్న జాతీయ రహదారి బ్రిడ్జి, రోడ్డు నిర్మాణ పనులను అధికారులు వేగవంతం చేసి, ప్రజలు, వాహన దారులకు ఇబ్బందులు లేకుండా తక్షణ చర్యలు చేపట్టాలని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుర్వి యాదయ్య గౌడ్ సోమవారం డిమాండ్ చేశారు. ఈ మేరకు చౌటుప్పల్ ఆర్డీఓకు వినతి పత్రం అందజేశారు. విజయవాడ--హైదరాబాద్ జాతీయ రహదారి మీదుగా నిత్యం వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుండగా, వలిగొండ, మునుగోడు, నారాయణపూర్, ధర్మోజిగూడెం, గుజ్జ తదితర ప్రాంతాల నుంచి చౌటుప్పల్‌కు వచ్చే ప్రజలు కూడా ఇదే మార్గాన్ని వినియోగిస్తున్నారని సుర్వి యాదయ్య గౌడ్ తెలిపారు. బ్రిడ్జి, రోడ్డు పనులు కొనసాగుతున్న నేపథ్యంలో ట్రాఫిక్ రద్దీ తీవ్రంగా పెరిగి ప్రయాణికులు గంటల తరబడి ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వేళల్లో ట్రాఫిక్ సమస్య మరింత తీవ్రమవుతోందని, నిర్మాణ ప్రాంతంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల ప్రాణ భద్రతను దృష్టిలో ఉంచుకుని నిర్మాణ ప్రాంతంలో సరైన బారికేడ్లు, హెచ్చరిక బోర్డులు, రాత్రివేళల్లో లైటింగ్, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు. బ్రిడ్జి నిర్మాణ పనులు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా, సంబంధిత ఆర్అండ్‌బీ అధికారుల పర్యవేక్షణలో చేపట్టాలని సుర్వి యాదయ్య గౌడ్ డిమాండ్ చేశారు. పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యం, నాణ్యత లోపాలు లేకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని కోరారు. రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి చౌటుప్పల్‌లో జరుగుతున్న బ్రిడ్జి, రోడ్డు పనులను పరిశీలించేందుకు ఇప్పటివరకు రాక పోవడం దురదృష్టకరమని సుర్వి యాదయ్య గౌడ్ విమర్శించారు.

అలాగే భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పార్లమెంట్ నియోజకవ ర్గంలోని ప్రజల సమస్యలను పట్టించుకోకుండా ఢిల్లీకే పరిమితమయ్యారని ఆరోపించారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను స్వయంగా పరిశీలించి పరిష్కరించేందుకు ప్రజాప్రతినిధులు చొరవ చూపాలని డిమాండ్ చేశారు. బ్రిడ్జి, రోడ్డు నిర్మాణ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయడంతో పాటు, పనులు పూర్తయ్యే వరకు ట్రాఫిక్‌ను సక్రమంగా నిర్వహించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని చౌటుప్పల్ ఆర్డీఓకు అందజేసిన వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్, ఫ్లోర్ లీడర్ కొయ్యడ శేఖర్ గౌడ్, మునుగోడు బీఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షులు నల్పరాజు రమేష్, మండల నాయకులు బోయ శ్రీరాములు, ధర్మోజిగూడెం గ్రామ అధ్యక్షులు బత్తుల సింహాద్రి, నారాయణపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు తెలంగాణ భిక్షం, గుజ్జ గ్రామ శాఖ అధ్యక్షులు సత్తయ్య, నాయకులు పొట్ట జంగయ్య, సుర్వి లింగస్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# యాదాద్రి భువనగిరి

## ఇబ్రహీం మృతి పాత్రికేయ రంగానికి తీరని లోటు

**- నకిరేకల్ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ వేముల వీరేశం**




**రామన్నపేట ఆగస్టు 24 (వార్తా వేదిక సూర్య ):** పాత్రికేయ రంగానికి సీనియర్ జర్నలిస్టు ఎండి ఇబ్రహీం మృతి తీరనిలోటు అని నకరికల్ శాసనసభ్యులు వేముల వీరేశం అన్నారు. సోమవారం రామన్నపేట పాత్రికేయ బృందవ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇబ్రహీం సంతాప సభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి మాట్లాడారు పాత్రికేయ రంగంలో 50 సంవత్సరాలు పైగా ఒకే పత్రికలో పనిచేసిన గొప్ప వ్యక్తి ఎంపీ ఇబ్రహీం అని కొనియాడారు. ఎవరితోనూ విభేదాలు లేకుండా అందర్నీ కలుపుగోలుగా కలుపుకొని అందరి మండల లో పొందిన వ్యక్తి ఇబ్రహీం ఒక్కరేనని అన్నారు. 2018 నుండి తనకు ఎంతో సానిహితంగా ఉంటూ ఎప్పటికప్పుడు తనతో మాట్లాడుతూ పలు సమస్యలపై చర్చించేవారు అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అయన మృతిని జీర్ణించుకోలేకపోతున్నామని అన్నారు. సీనియర్ పాత్రికేయ రంగంలో ప్రతి ఒక్కరికి సహాయ సహకారాలు అందిస్తు పాత్రికేయ రంగంలో నిబద్ధత కలిగిన వ్యక్తి ఇబ్రహీం ఒక్కరేనని కొనియాడారు. ఆయన మృతి ప్రతి ఒక్కరికి తీరనిలోటని ఎల్లవేళలా తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు పున్న జగన్మోహన్,సిరిగి రెడ్డి మల్లారెడ్డి, ఎండి జమీరుద్దీన్, గంగుల వెంకట రాజారెడ్డి, పూస బాలకిషన్, పోచబోయిన మల్లేశం, ఉట్కూరి నరసింహ, బొడ్డుపల్లి వెంకటేశం, వనం చంద్ర శేఖర్, మీర్జా ఫజల్ బేగ్, గోదాసు పృథ్వీరాజ్, ఎండి రెహాన్, ఎండి అక్రమ్, మిర్యాల మల్లేశం, సాల్వేర్ అశోక్, కందుల హనుమంతు, మండల పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు

# పెండింగ్ ప్రాజెక్టులకు నిధులు కేటాయించాలి

**- సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్ర**

**- ఇందిరా పార్క్ వద్ద జయప్రదం చేయాలి**

**మహాధర్నాను జయప్రదం చేయాలి**




**రామన్నపేట్ ఆగస్టు 24 (వార్త వేదిక సూర్య ):** యాదాద్రి భువనగిరి జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులకు వెంటనే నిధులు కేటాయించి పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో చేపట్టనున్న పాదయాత్ర, ఇందిరా పార్క్ మహాధర్నాను జయప్రదం చేయాలని సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వనం ఉపేందర్ పిలుపునిచ్చారు. సోమవారం రామన్నపేట మండలం అబ్బాయిగూడెం గ్రామంలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వనం ఉపేందర్ మాట్లాడుతూ, యాదాద్రి భువనగిరి జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులకు నిధులు కేటాయించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. రామన్నపేట మండలం లో ధర్మారెడ్డి పెల్లి కాలువలను సర్నేని గూడెం వెల్లంకి సిరిపురం కాలువలని వెంటనే మరమత్ చేసి నిధులు కేటాయించాలి మండలంలో ప్రజల అవసరాలకు సంబంధించిన కాలువలను త్వరితగతిన పూర్తి చేసేందుకు ప్రభుత్వం తగినన్ని నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. భువనగిరి సెంటర్‌లోని వినాయక చౌరస్తా వద్ద డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం నుంచి ఇందిరా పార్క్ వరకు పాదయాత్ర నిర్వహించి, అనంతరం ఇందిరా పార్క్ వద్ద మహాధర్నా చేపట్టనున్నట్లు తెలిపారు. జిల్లా ప్రజలు, రైతులు, కార్మికులు, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని పాదయాత్రను, ఇందిరా పార్క్ మహాధర్నాను జయప్రదం చేయాలని వనం ఉపేందర్ కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకుడు గంగాదేవి అంజయ్య సిపిఎం పార్టీ గ్రామ కార్యదర్శి గంగాదేవి మల్లేశం గంగాదేవి నరసింహ గంగాదేవి కొండల్ శంకరయ్య తదితరులు పాల్గొన్నారు

## 27న జిల్లా కలెక్టరేట్ ముందు జరుగు ధర్నాను జయప్రదం చేయండి



**వలిగొండ: ఆగస్టు 24 ( వార్తావేదిక సూర్య ):** తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల ఐక్య కార్యాచరణ కమిటీ పిలుపుమేరకు 53/ పిట్ మెంట్ పిఆర్సిని వెంటనే ప్రకటించాలని, పెండింగ్ 6డిఏలను విడుదల చేయాలని, పెండింగ్ బకాయిలను చెల్లించాలని, కేజీబీవి ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, మినిమం టైం స్కేల్ ను అమలు పరచాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ఉద్యోగుల ఐక్య కార్యాచరణ కమిటీ యాదాద్రి భువనగిరి కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 27న జిల్లా కలెక్టరేట్ ముందు జరుగు ధర్నాను అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొని జయప్రదం చేయాలని టి జిఈ జేఏసీ కో చైర్మన్,టి ఎస్ యూ టీ ఎఫ్ జిల్లా అధ్యక్షులు ముక్కెర్ల యాదయ్య కోరారు. ఈ వలిగొండ మండలము లో జరిగిన సభ్యత్వ నమోదు అనంతరం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో టిఎస్ యుటిఎఫ్ వలిగొండ మండల కమిటీ ప్రధాన కార్యదర్శి ఎన్ .వెంకటేశ్వర్లు, కె .వెంకటయ్య, కే. వెంకటయ్య టీ బిక్షపతి, అంబటి శ్రీనివాస్, కె. సైదారెడ్డి, పి. శ్రీనివాస్, కె . కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ దరఖాస్తుదారుల కోసం సదరం సర్టిఫికెట్ల రెన్యువల్ చేయాలి



**భువనగిరి టౌన్ ఆగస్ట్ 24, వార్త వేదిక సూర్య :** భువనగిరి: పెన్షన్ దరఖాస్తుదారులకు అవసరమైన సదరం సర్టిఫికెట్లను రెన్యువల్ చేయాలని కోరుతూ భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, 18వ వార్డు కౌన్సిలర్ పాశం అమర్ కలిసి డి ఆర్ డి ఓ నాగిరెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సదరం సర్టిఫికెట్ల గడువు ముగియడంతో పలువురు దివ్యాంగులు పెన్షన్ పొందేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పెన్షన్‌పై ఆధారపడి జీవిస్తున్న అర్హులైన దివ్యాంగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సదరం సర్టిఫికెట్ల రెన్యువల్ ప్రక్రియను త్వరితగతిన చేపట్టాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అందిస్తున్న సామాజిక భద్రతా పెన్షన్ అందేలా సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. సదరం సర్టిఫికెట్ల రెన్యువల్‌కు అవసరమైన చర్యలు తీసుకుని పెన్షన్ దరఖాస్తుదారులకు న్యాయం చేయాలని కోరారు.

# వర్షాభావంతో ఆందోళనలో అన్నదాతలు

**- వరుణుడి కరుణతో ఆనందంలో రైతులు.**




**మోత్కూరు, ఆగస్టు 24 (వార్త వేదిక సూర్య):** వర్షాల కోసం ఎదురుచూస్తున్న పంటలకు వరుణుడు గత రెండు రోజులు నుంచి కాస్తా ఊరట కల్పిస్తున్నాడు. ఎల్‌నినో ప్రభావంతో ఈ ఏడాది వర్షాలు తక్కువగా కురిసే అవకాశం ఉందన్న వాతావరణ అంచనాలతో తొలినాళ్లలోనే రైతులల్లో ఆందోళన నెలకొంది. సాగు ప్రారంభించినా సరైన వర్షాలు లేకపోవడంతో పంటలను ఎలా కాపాడుకోవాలన్నది అన్నదాతలకు ప్రశ్నార్థకంగా మారింది. ప్రధానంగా వరిని ముఖ్య పంటగా ఎంచుకున్న రైతులు సాగునీటి కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాల కోసం ఆకాశం వైపు ఆశగా ఎదురుచూస్తున్న సమయంలో బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం, తుఫాను ప్రభావానికి నైరుతి రుతుపవనాలు తోడవడంతో తెలంగాణలోని పలు ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో కొంతకాలంగా వర్షాభావ పరిస్థితులతో నీరసించిన పంటలకు జీవం వచ్చినట్లయింది. పొలాల్లో నీరు నిలవడంతో వరి, పత్తి, మొక్కజొన్న తదితర పంటలకు అవసరమైన నీరు లభిస్తోంది. వర్షాలు ఆలస్యమైనా ప్రస్తుతం కురుస్తున్న వానలు రైతుల్లో ఆశలు చిగురింపజేస్తున్నాయి. సాగు చేసిన పంటలకు కీలక దశలో నీరు అందడంతో దిగుబడిపై ఆశలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా వర్షాధారంగా సాగు చేస్తున్న రైతులకు ఈ వర్షాలు ఎంతో మేలు చేస్తాయని వ్యవసాయ వర్గాలు భావిస్తున్నాయి. అయితే కేవలం ఒకటి, రెండు భారీ వర్షాలతోనే పరిస్థితి పూర్తిగా మెరుగుపడదని రైతులు చెబుతున్నారు. పంటల కీలక దశలను దృష్టిలో ఉంచుకుని రానున్న రోజుల్లోనూ వర్షాలు సాధారణ స్థాయిలో కురవాల్సిన అవసరం ఉందంటున్నారు. ప్రారంభంలో వర్షాలు ముఖం చాటేయడంతో ఆందోళనకు గురైన రైతులకు ప్రస్తుతం కురుస్తున్న వానలు కొంత ఊరటనిస్తున్నాయి. భూమి తడిసి, పంటలు పచ్చగా కళకళ లాడుతుండటంతో రైతులలో మళ్ళీ ఆశలు చిగురిస్తున్నాయి. రానున్న రోజుల్లో వర్షాలు సమృద్ధిగా కురిసి పడి పంటలు పండాలని కోరుకుంటున్నారు.

# పెండింగ్ సాగునీటి ప్రాజెక్టుల వెంటనే పూర్తి చేయాలి

**- సిపిఎం జిల్లా కార్యదర్శి జాహంగీర్ డిమాండ్.**




**మోత్కూరు, ఆగస్టు 24 (వార్తా వేదిక సూర్య ):** జిల్లాలో రెండు దశాబ్దాల పైగా పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు, కాల్వల పనులను పూర్తి చేసి రైతాంగానికి సాగునీరు అందించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మోత్కూరులో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పెండింగ్ పనులకు తక్షణమే నిధులు విడుదల చేసి, యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు ఈ డిమాండ్ల సాధన కోసం ఈ నెల 29, 30 తేదీలల్లో భువనగిరి నుంచి హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వరకు పాదయాత్ర, 31న రైతులు,ప్రజలతో కలిసి ఇందిరాపార్క్ వద్ద మహాధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలో బునాదిగాని, ధర్మారెడ్డిపల్లి, పిలాయిపల్లి కాల్వల పనులు ఎన్నోఏళ్లుగా నత్తనడకన సాగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. 2006లో ప్రారంభమైన బునాదిగాని కాల్వ బీబీనగర్ మండలం మక్తా అనంతారం నుంచి సుమారు 98 కిలోమీటర్ల మేర నిర్మించాల్సి ఉండగా, సుమారు 750 ఎకరాల భూసేకరణ చేశారని, ఇంకా 500 ఎకరాలు పెండింగ్‌లో ఉందని తెలిపారు 150కుపైగా కల్వర్టులు నిర్మించాల్సి ఉండగా 34,35 మాత్రమే పూర్తయ్యాయని పేర్కొన్నారు. బునాది గాని . రూ.266 కోట్లు ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినప్పటికీ ఫైనాన్స్ కమిటీ ఆమోదం లభించక పనులు నిలిచిపోయాయని చెప్పారు. ఈ కాల్వల ద్వారా బీబీనగర్, భువనగిరి, వలిగొండ, ఆత్మకూరు (ఎం) మోత్కూరు, అడ్డగూడూరు, మోటకొండూరు మండలాల రైతులకు ప్రయోజనం చేకూరుతుందని వివరించారు. 2003లో ప్రారంభమైన ధర్మారెడ్డిపల్లి కాల్వను వలిగొండ వరకు వెడల్పు చేసి వదిలేశారని, నార్కట్‌పల్లి మండలం ఏపి లింగోటం వరకు పొడిగించాల్సిన పనులు నిధుల కొరతతో నిలిచిపోయాయని అన్నారు. 2005లో ప్రారంభమైన పిల్లాయిపల్లి కాల్వ వెడల్పు పనులలో ఇంకా 12 కల్వర్టులు నిర్మాణ నిర్మించాల్సి ఉందని, నిధులు లేక పనులు ముందుకు సాగడం లేదని తెలిపారు. బసవపురం ప్రాజెక్టు క్రింద నిర్వహితులకు నష్టపరిహారం కోసం రూ. 420 కోట్లు అవసరం ఉండగా 26 కోట్లు మాత్రమే విడుదల చేస్తామని ప్రభుత్వం ప్రకటించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. గంధమల్ల రిజర్వాయర్ నిర్మాణానికి 400 కోట్లు అంచనా ఉండగా ఉండగా 80 కోట్లు మాత్రమే విడుదల చేశారని తెలిపారు. ఇందిరా నగర్, వీరారెడ్డిపల్లి ప్రాంతాల రైతులకు పూర్తిస్థాయిలో నష్టపరిహారం చెల్లించిన తర్వాతనే పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. 6,200 కోట్ల అంచనాలతో చేపట్టిన శివన్న గూడెం ప్రాజెక్టు కు ఇప్పటివరకు 1500 కోట్లు మాత్రమే విడుదల అయ్యాయని ఇది ఏ మాత్రం సరిపోవని చెప్పారు. నారాయణపురం, చౌటుప్పల్, మండలాలకు కృష్ణాజిల్లాలు అందించేందుకు రాచకొండ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు చేపట్టాల్సి ఉన్న అది ప్రతిపాదనలకే పరిమితమైనదని ఆరోపించారు. రిజర్వాయర్ నిర్మాణంలో ఆయా ప్రాంతాలకు సాగునీరు అందించేలా చర్యలు చేపట్టాలని కోరారు. దేవాదుల నుంచి నవాబుపేట మీదుగా ఆలేరు ,టంగుటూరు, గుండాల మీదుగా సాగునీటిని అందిస్తామని చెప్పిన పాలకులు గడిచిన 15 ఏళ్లుగా ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందన్నారు. బృందావన్, ఆసిఫ్ నగర్, కాల్వలు , షెటర్లు విరిగిపోయి ప్రమాదకరంగా మారాయని, వాటిని వెంటనే మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల కాల్వలకు, నిధుల విడుదలకై తొమ్మిది డిమాండ్ల సాధన కోసం ఈనెల 29 నుంచి పాదయాత్ర చేపట్టడంతో పాటు 31న ఇందిరాపార్క్ వద్ద జరిగే ధర్నాను రైతులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు గౌడ్, కొండమడుగునర్సింహ్మ జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి, మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పైళ్ళ యాదిరెడ్డి, మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, పట్టా కమిటీ సభ్యులు కూరపాటి రాములు కందుకూరి నర్సింహ్మ తదితరులు పాల్గొన్నారు.

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2, సంచిక : 97 || మంగళవారం || ఆగస్టు, 25, 2026



# యాదాద్రి భువనగిరి

# వనమహోత్సవం లక్ష్యాలను 100 శాతం పూర్తి చేయాలి

**- మంత్రి కొండా సురేఖ**






**భువనగిరి టౌన్ ఆగస్ట్ 24, వార్త వేదిక సూర్య** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన వనమహోత్సవం--2026 కార్యక్రమంలో భాగంగా జిల్లాలకు కేటాయించిన మొక్కల నాటే లక్ష్యాలను నిర్దేశిత గడువులోగా 100 శాతం పూర్తి చేయాలని అటవీ, పర్యావరణ, దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు.

సోమవారం హైదరాబాద్‌లోని రాష్ట్ర మంత్రి ఛాంబర్ నుంచి ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ వినయ్ కుమార్‌తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా అటవీ అధికారులతో వనమహోత్సవం--2026 లక్ష్యసాధనపై మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భావితరాలకు సమతుల్యమైన వాతావరణాన్ని అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన వనమహోత్సవం కార్యక్రమంలో ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 56 శాతం లక్ష్యాలను పూర్తి చేసినట్లు తెలిపారు. మిగిలిన లక్ష్యాలను వేగవంతంగా పూర్తి చేసి 100 శాతం సాధించాలని సూచించారు. శాఖల వారీగా కేటాయించిన లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు సమన్వయంతో పనిచేసి మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు. వర్షాభావ పరిస్థితుల కారణంగా ఇప్పటివరకు నిర్దేశిత లక్ష్యాలను పూర్తిస్థాయిలో చేరుకోలేకపోయామని, ఇకపై కురిసే వర్షపు నీటిని ఒడిసిపట్టి సద్వినియోగం చేసుకుంటూ సెప్టెంబర్ చివరి వారం నాటికి 100 శాతం లక్ష్యాలను పూర్తి చేయాలని ఆదేశించారు. అటవీ శాఖ నర్సరీల్లో తగినన్ని మొక్కలు అందుబాటులో ఉన్నాయని, గుర్తించిన ప్రాంతాలకు అనుగుణంగా ఎంపిక చేసిన మొక్కలను నాటాలని సూచించారు. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటి సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రతి మొక్క జీవించేలా చర్యలు చేపట్టాలని అన్నారు. పశువులు, జంతువుల నుంచి మొక్కలను రక్షించేందుకు అవసరమైన చోట్ల ట్రీగార్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. అర్బన్ ఫారెస్ట్ ప్రాంతాల్లో విస్తృతంగా మొక్కలు నాటాలని, మున్సిపాలిటీల ఆధ్వర్యంలో ప్రతి ఇంటికీ మొక్కలను పంపిణీ చేయాలని మంత్రి తెలిపారు. దేవాలయాల ప్రాంగణాల్లో ప్రత్యేకంగా ఎంపిక చేసిన మొక్కలను నాటేందుకు అటవీ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

వనమహోత్సవం--2026 లక్ష్యాల సాధనపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు మీడియా ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని మంత్రి కొండా సురేఖ సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, జిల్లా అటవీ శాఖ అధికారి సుధాకర్ రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజ్ పనులను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్



**భువనగిరి టౌన్ ఆగస్ట్ 24, వార్త వేదిక సూర్య :** భువనగిరి పురపాలక 25వ వార్డు అభివృద్ధి ప్రధాత కుంభం అనిల్ కుమార్ రెడ్డి అభివృద్ధి లో భాగం పట్టణం లోని 25వ వార్డు లో మునిసిపల్ పాలక వర్గం మరియు మునిసిపల్ చైర్మన్ తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్ మరియు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు పోత్నాక్ ప్రమోద్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సూచన మేర ఎన్నో ఏండ్ల నుండి పెండింగ్ లో ఉన్న వంజరి వాడ లోని ఓపెన్ డ్రైన్ మీద సిమెంట్ కాంక్రీట్ 2,లక్షలు రూపాయలతో సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో చైర్మన్ తంగళ్లపల్లి శ్రీవాణి కౌన్సిలర్ బెండే స్వరూప లాల్ రాజ్ నూతన ఇజు ఏ ఇ రంజిత్ .బీ వెంకట్ రమణ పిట్టల బాలరాజు బెండే శ్రీకాంత్ సాల్వర్ ఉపేందర్ నాకోటి రాము బెండే కృష్ణ దాత్రక్ రాజేష్ బానుక పండు కొలుపుల కృష్ణ కూర శివ కుమార్ మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## సింగన్నగూడెం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో ఆగస్టు 31న గృహప్రవేశాలు



**భువనగిరి టౌన్ ఆగస్ట్ 24 ,వార్త వేదిక సూర్య :** భువనగిరి పురపాలక సింగన్నగూడెం వద్ద నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో లబ్ధిదారులు తమకు కేటాయించిన ఇళ్లలో ఈ నెల 31వ తేదీ, సోమవారం గృహప్రవేశ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా నిర్వహించే గృహప్రవేశ కార్యక్రమానికి భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఆయనతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొననున్నారు. లబ్ధిదారులు తమ సొంత ఇంటిలోకి అడుగుపెట్టనున్న నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు చేపట్టిన ఫీజు పోరు దీక్షకు మద్దతు



**మోత్కూరు, ఆగస్టు 24 ( వార్తా వేదిక సూర్య ):** పెండింగ్ లో ఉన్న 15 కోట్ల ఫీజు రీయంబర్స్ మెంట్, స్కాలర్ షిప్ లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బిజెపి రాష్ట అధ్యక్షుడు రామచంద్రరావు ఆ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో చేపట్టిన రెండు రోజుల దీక్షకు తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాల అసోసియేషన్ నాయకులు సోమవారం ఆయనను కలిసి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సూర్యనారాయణ రెడ్డి, మహాత్మ గాంధీ యూనివర్సిటీ అధ్యక్ష, కార్యదర్శులు పి శ్రీనివాస్ రెడ్డి, సిహెచ్ సత్యం గౌడ్,జిల్లా నాయకులు భాస్కర్ రావు హనుమంత్ తదితరులు పాల్గొన్నారు.

# వాటర్‌షెడ్ పనులపై విచారణకు కలెక్టర్‌కు వినతి

**- బీసీ సంఘం రాష్ట్ర నాయకులు గణం నర్సింహా కురుమ**



**యాదాద్రి భువనగిరి ఆగస్టు 24 ( వార్తా వేదిక సూర్య );** జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం కొత్తగూడెం గ్రామ పరిధిలో వాటర్‌షెడ్ ఆధ్వర్యంలో చేపట్టిన కుంటకట్టలు, చెక్‌డ్యామ్‌లు, ఇతర నీటి సంరక్షణ పనులపై సమగ్ర విచారణ చేపట్టాలని బీసీ సంఘం రాష్ట్ర నాయకులు గణం నర్సింహా కురుమ కోరారు. ఈ మేరకు గ్రామ ప్రజల తరఫున జిల్లా కలెక్టర్‌కు సోమవారం వినతిపత్రం సమర్పించారు. కొత్తగూడెం గ్రామంలోని చెట్లగుట్ట (సర్వే నం. 29), బొగ్గులగుట్ట (సర్వే నం. 122), కుంకుడు గుట్ట (సర్వే నం. 189) తదితర ప్రాంతాల్లో చేపట్టిన పనులకు ఎంత నిధులు మంజూరయ్యాయి, ఎంత ఖర్చు చేశారు, పనులు ఎంత మేరకు జరిగాయి, వాటి నాణ్యత ఎలా ఉంది అనే విషయాలను ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలని వినతిపత్రంలో కోరారు. అలాగే పనులకు సంబంధించిన అంచనాలు, వర్క్‌ఆర్డర్లు, కొలతల పుస్తకాలు (ఎంబీలు), బిల్లులు, చెల్లింపులు, పనుల పరిమాణం, అమలు చేసిన సంస్థలు లేదా కాంట్రాక్టర్ల వివరాలను పరిశీలించాలని కోరారు. కాగితాల్లో చూపిన పనులు వాస్తవంగా అదే స్థాయిలో జరిగాయా లేదా అనే విషయాన్ని అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్ధారించాలని విజ్ఞప్తి చేశారు.

అదేవిధంగా పనులు చేపట్టిన భూములు ప్రభుత్వ/పోరంబోకు భూములా, ఇతర భూములా, వాటిలో పనులు చేపట్టేందుకు అవసరమైన అనుమతులు ఉన్నాయా అనే అంశాలను కూడా పరిశీలించాలని కోరారు. వినతిపత్రంపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి, తక్షణమే విచారణ చేపట్టి నివేదిక సమర్పించాలని డీఆర్డీఏ అధికారులను ఆదేశించినట్లు గణం నర్సింహా కురుమ తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల కార్యదర్శి కోడూరు బీరయ్య కురుమ, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బాలగోని మల్లేశ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ కొత్తగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు రాచకొండ జంగయ్య, కొత్తగూడెం గ్రామ పంచాయతీ వార్డు మెంబర్ రొమ్ముల సత్తయ్య, కంకణాల గూడెం గ్రామ పంచాయతీ మాజీ ఉపసర్పంచ్ కర్తాల శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# జటంగిబావిలో మోటారు బిగింపు..

**- "వార్తా వేదిక సూర్య వార్త"కు స్పందన**







**మోత్కూరు, ఆగస్టు 24 ( వార్తా వేదిక సూర్య );** మోత్కూరు మున్సిపల్ పరిధిలోని జటంగిబావిలో గత 15 రోజులుగా తాగునీటి సరఫరా చేసే బోరు కాలిపోయి నీటి సరఫరా నిలిచిపోవడంతో అక్కడి ప్రజలు పడుతున్న ఇబ్బందులపై ఈనెల 23న వేదిక సూర్య దినపత్రిక ద్వారా అధికారులు,ప్రజాప్రతినిధుల దృష్టికి వెలుగులోకి తీసుకొచ్చింది. తక్షణమే స్పందించిన మున్సిపల్ అధికారులు సోమవారం కొత్త మోటర్ బిగించి ప్రజలకు ఇబ్బందులు కాకుండా తాగునీటి సరఫరా పునరుద్ధరించినట్లు మున్సిపల్ కమిషనర్ గోలుకొండ నర్సయ్య తెలిపారు. తాము తాగునీటిపై పడుతున్న ఇబ్బందులపై వెలుగులోకి తీసుకొచ్చిన "వార్తా వేదిక సూర్య"ప్రతినిధికి ఆ గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించాలి

**- సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో 29 నుంచి మూడు రోజుల పాదయాత్ర**

**భువనగిరి టౌన్, ఆగస్టు 24 :** యాదాద్రి భువనగిరి జిల్లా పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులకు వెంటనే నిధులు విడుదల చేసి పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) భువనగిరి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మూడు రోజుల పాదయాత్ర నిర్వహించనున్నట్లు పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు మాయ కృష్ణ తెలిపారు. ఈ మేరకు రైతుబజార్‌లో పాదయాత్రకు సంబంధించిన గోడపత్రిక, పోస్టర్‌ను సోమవారం విడుదల చేశారు.

ఈ సందర్భంగా మాయ కృష్ణ మాట్లాడుతూ.. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న పిల్లాయిపల్లి, ధర్మారెడ్డిపల్లి, గంధమల్ల, బస్వాపురం ప్రాజెక్టులకు నిధుల కొరత లేకుండా కేటాయించి, పనులను త్వరితగతిన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. బస్వాపురం ప్రాజెక్టుకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి శంకుస్థాపన చేసి 2008 నుంచి అనేక సంవత్సరాలు గడిచినా పనులు పూర్తికాకపోవడం ప్రభుత్వాల నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు.

సాగునీరు, తాగునీటి సమస్యలతో రైతులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడం ద్వారా జిల్లాలోని రైతులకు సాగునీరు, ప్రజలకు తాగునీటి సమస్యలకు పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు.

ఈ నెల 29, 30, 31 తేదీల్లో భువనగిరి అంబేద్కర్ చౌరస్తా నుంచి హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వరకు పాదయాత్ర నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం ఈ నెల 31న ఇందిరాపార్క్ వద్ద నిర్వహించే మహాధర్నాను రైతులు, ప్రజలు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మాయ కృష్ణ పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పట్టణ సెక్రటేరియట్ సభ్యులు గంధమల్ల మాతయ్య, బండెల ఎల్లయ్య, వనం రాజు, పట్టణ నాయకులు నరాల నరసింహా, బుర్ర అనిల్, కొత్త లలిత, మన్నె రాజు, డీవైఎఫ్ఐ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు మేడపోయిన సుందర్, ఎండీ సలీం తదితరులు పాల్గొన్నారు.







Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**